RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 30 ఆగస్ట్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:76

# నేటినుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిదిఆగస్టు 29, 2025 ,:** నేటీనుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపధ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారంనాడు శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో ముందస్తు సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ మరియు లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు..

హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీఏడీ సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య.

హెూం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, ఏడీజీ, లా & ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సీపీ (లా & ఆర్డర్)- విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి..

ఈసందర్భంగా ఎక్సటెన్షన్ పొందిన చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు కి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్, చైర్మన్, డిప్యూటీ చైర్మన్

సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...

శనివారం నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి.

గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు.

గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి.

గౌరవ సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలి..

శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలి.

శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి.

వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

అలాగే భారీ వర్షాలు కురిసి కొన్ని రూట్లలో రోడ్లు దెబ్బతిన్నాయి. ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని గౌరవ సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విదంగా సహకరించాలి.

సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలి, తద్వారా సమావేశాలు సజావుగా జరుగుతాయి.

కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలి. అవసరమైన నోడల్ అధికారులను , లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలి.

పెండింగ్ లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలి.

తెలంగాణ పోలీసు దేశంలోనే సమర్ధవంతమైనది, మంచి పేరు ఉన్నది. మీ ఆద్వర్యంలో శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగే విదంగా సహకరించాలి.

చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ...

సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తాం. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవసరమైన అధికారులను అందుబాటులో ఉంచుతాం. సభా నిర్వాహణకు ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగే విదంగా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకరిస్తాం.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో కలిసిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ,మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులు మిలాదున్నబీ సందర్భంగా పురాతన మసీదులు, దర్గాలను అలంకరించాలని, ఉచిత్ విద్యుత్ సరఫరా చేయాలని సీఎంకు విజ్ఞప్తి సెప్టెంబర్ 14 న రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కోరిన కమిటీ సభ్యులు



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** బాల్ గణేష్ ఉత్సవ్ మండల్ చుడీ బజార్ 26 అడుగుల విగ్రహ మండపాన్ని సందర్శించిన డాక్టర్ భగవత్ రావు బోయిని దర్శన్ జియాగూడ కార్పొరేటర్, దీపక్ యాదవ్, ధర్మేందర్ చౌదరి (బాల్ గణేష్ ఉత్సవ్ మండల్ చుడీ బజార్ 26 అడుగుల విగ్రహ నిర్వాహకులు వినోద్ ప్రజాపతి నటరాజ్ నమాద్రి,సంతోష్, సునీల్,ఆనంద్ లాల్ యాదవ్, అశ్విన్ చాలక్, విజ్జు దాదా, దేవ జోషి, విపిన్, సాయి దోమల, అన్ను, అభిషేక్, రోహిత్ జోహరి, లోకేష్, జ్ఞానేశ్వర్ నామ్ధారి, దీపక్ మోదని, అనికేత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి....




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహారీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యతప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికి గానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (%జుఔ×ణజ%) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టుబడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రెటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ :ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి

**వనపర్తి ఆగస్టు 29 ప్రజాబలం ప్రతినిధి** వనపర్తి జిల్లా ఎం పి డి ఓ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి పాల్గొని పేద ప్రజలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలచే ఎన్నుకోబడిన నేను నిరంతరం ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని, సంక్షేమ పథకాలు పేదలు మరియు పేద ప్రజలకు చేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్, వివిధ అధికారులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాబలం

30 ఆగస్ట్ 2025 శనివారం

# వ్యావహారిక బాషకు పితామహుడు

తెలుగు వ్యావహారిక బాషకు పితామహుడిగా, అభినవ వాగను శాసనునిగా పేరెన్నిక గన్న గిడుగు రామమూర్తి పంతులు జన్మదినమైన ఆగస్టు 29 ను 'తెలుగు భాషా దినోత్సవము'గా తెలుగు రాష్ట్రాలు పరిగణిస్తున్నాయి. గిడుగు వెంకట రామమూర్తి (1863–1940) తెలుగు ప్రజలు స్మరించదగ్గ ప్రథమ స్మరణీయుడు గిడుగు రామమూర్తి. ఆధునిక విజ్ఞాన వ్యాప్తికి, వచన రచనకు కావ్యభాష పనికి రాదనీ, సామాన్య జనానికి అర్థమయ్యే సమకాలీన "శిష్టవ్యావహారికం"లో ఉండాలనీ ఆనాటి సాంప్రదాయిక పండితులతో హెూరాహెూరీగా యుద్ధంచేసి ఆధునిక ప్రమాణ భాషను ప్రతిష్టించటానికి మార్గదర్శకుడైన వాడు గిడుగు రామమూర్తి. గిడుగు వారి వ్యవహారిక భాషోద్యమం వల్ల ఆధునిక సాహిత్యం కొత్త సొగసులు సంతరించుకుంది. రచనావైవిధ్యం, వైశిష్ట్యంతో పుష్టి చేకూరింది. విశ్వ విద్యాలయాలలో వాడుకభాష రాజ్య మేలుతోంది. పత్రికలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. అక్షరాస్యత పెరిగింది. తెలుగు అధికార భాషగా, పరిపాలనా భాషగా కీర్తికెక్కింది. దీనికంతటికీ గిడుగు పిడుగే మూలకారకుడు. గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారం లోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియ జెప్పిన మహనీయుడు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారిక భాషను గ్రంథరచనకు స్వీకరింప జేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు. గిడుగు ఉద్యమంవల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారిక భాషలో సాగి, అందరికీ అందుబాటు లోకి వచ్చింది. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మకశక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైంది. తెలుగు భాష గురించి ఆధునిక పద్ధతిలో ఆలోచించిన తొలి భాషా విజ్ఞాని గిడుగు రామమూర్తి. ఈ వాడుక భాషా వాదాన్ని చేపట్టినందుకు గిడుగువారు పండితులతో యుద్ధం చేయవలసి వచ్చింది. దీన్ని గ్రామ్య వాదమనీ, గిడుగు వారు గ్రామాచార్యులనీ గ్రాంధికవాదులు హేళన చేస్తూ పద్యాలూ, వ్యాసాలు రాశారు. జయంతి రామయ్య పంతులు, కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి, వేదం వెంకటరామ శాస్త్రి, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి మొదలైన వాళ్ళతో ఢీకొనవలసి వచ్చింది. ఆంధ్రసాహిత్య పరిషత్తు గ్రాంధిక భాషావాదానికి అండగ నిలిచింది. గిడుగువారు 'తెలుగు' పత్రిక ద్వారా గ్రాంధిక వాదాన్ని ఖండిస్తూ వ్యావహారిక వాదాన్ని బల పరిచారు. పండితులే తప్పులు లేకుండా రాయలేని గ్రాంధికం బలవంతాన రుద్దడం ఎందుకంటూ "ఆంధ్ర పండిత బిషక్కుల భాషా భేషజం" అనే పుస్తకం ప్రచురించారు. తెలుగు సాహిత్యంపై పండితుల గుత్తాధి కారాన్ని పోగొట్టాడు. ప్రజలలో ఒక్కరు కూడా నిరక్షరాస్యులు కాకూడదని, అందుకు వాడుక భాష సాధనం కానీ... గ్రాంధికమని తమకే రాని, తమకే తెలియని, భాషను పిల్లలు ఉపయోగించాలనీ అందులోనే పుస్తకాలు రాయాలనీ, దానిలోనే పాఠ్య పుస్తకాలుండాలని శాసించడం అవివేకమని ఉద్యమించారు. చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, తాతా సుబ్బరాయుడు శాస్త్రి వంటి ఉద్దండ పండితులే ఆయన వాదంలోని సబబు గుర్తించారు. బల పరచారు. కుండలాల, శాలువాల పండితుల సాహిత్యాధికారం, అసంబద్ధమైన వ్యాకరణ, ఛందశ్శాస్త్ర దండనాధికారం చెల్లదన్నాడు. సాహిత్య ఫ్యూడల్ సంప్రదాయాన్ని ధిక్కరించి, నిరాకరించి నిర్మూలించి ప్రజాస్వామ్య పద్ధతిని తెలుగు సాహిత్యంలో ప్రతిష్ఠించాడు. తప్పు ఒప్పులు నిర్ణయించే అధికారం ఎవరికీ లేదన్నాడాయన.భాషకైనా, మనిషికైనా మార్పు కూర్పు చేర్పు సహజమని బోధించాడు, నచ్చచెప్పాడు. వ్యావహారిక భాషోద్యమం తెలుగు భాషలో వచ్చిన చారిత్రాత్మకమైన మార్పుకు ప్రధాన కారణం గిడుగు రామమూర్తి సారధ్యంలో నడిచిన వ్యావహారిక భాష ఉద్యమం లేదా వ్యావహారిక భాషోద్యమం. ఇది 20వ శతాబ్దపు పూర్వార్ధంలో ప్రాచీనమైన గ్రాంథిక భాషకు మరియు వ్యావహారిక లేదా వాడుక భాషకు మధ్య జరిగిన భాషా ఉద్యమం. పూర్వం తెలుగులో పాఠ్యాంశాలు అన్నీ గ్రాంధిక బాషలోనే ఉండేవి. 1907లో ఉత్తర కోస్తా జిల్లాలకు పాఠశాలాల ఇన్స్పెక్టర్‌గా వచ్చిన జె.ఎ.యేట్స్ అనే బ్రిటీష్ అధికారి ప్రజలు వ్యవహరించే భాష, పుస్తకాల భాష మధ్య ఉన్న తేడాలు చూసి ఆవేదన చెందారు. ఆయన అదే విషయాన్ని గిడుగుతో చర్చించారు. ఆ విధంగా గిడుగు జీవిత ఉత్తరార్థంలో ఈ విషయాన్ని గురించి గాఢంగా ఆలోచించి తెలుగు విద్యా విధానంలో అన్యాయం జరుగుతున్నదని గుర్తించాడు. గురజాడ, గిడుగులు, శ్రీనివాస అయ్యంగారు, యేట్సు ఎ ఈ నలుగురి ఆలోచనల వల్ల వ్యావహారిక భాషోద్యమం ఆరంభమైంది. 1919–20ల మధ్య వ్యావహారిక భాషోద్యమ ప్రచారం కొరకు 'తెలుగు' అనే మాసపత్రిక నడిపాడు. వ్యవహారిక భాషను ప్రతిఘటించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో (1925, తణుకులో) నాలుగు గంటలపాటు ప్రసంగించి గ్రంథాల్లోని ప్రయోగాల్ని ఎత్తి చూపి తన వాదానికి అనుకూలంగా సమితిని తీర్మానింప జేసాడు "గిడుగు". సాహితీ సమితి, నవ్య సాహిత్య పరిషత్తు మొదలైన సంస్థలు కూడా గిడుగు వాదాన్ని బలపరచాయి. స్కూలు కాలేజీ పుస్తకాల్లో గ్రాంధికభాషే పాతుకు పోయిందని కొన్నిటిలో వీరేశలింగంగారు ప్రతిపాదించిన సరళ గ్రాంధికం కూడా వచ్చింది. గిడుగు రామమూర్తి ఊరూరా ఉపన్యాసాలిస్తూ గ్రాంధికంలో ఏ రచయితా నిర్దిష్టంగా రాయలేదని నిరూపించారు. 1919లో గిడుగు "తెలుగు" అనే మాసపత్రికను స్థాపించి తన శాస్త్రీయ వ్యాసాలతో, ఉపన్యాస పాఠాలతో అవిశ్రాంతంగా పోరాటం సాగించాడు. కాని ఆ పత్రిక ఒక ఏడాది మాత్రమే నడిచింది. చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి, కందుకూరి వీరేశలింగం, పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి, వజల చిన సీతారామశాస్త్రి మొదలైన కవులు, పండితులు వ్యావహారిక భాషావాదం వైపు మొగ్గు చూపారు. 1919 ఫిబ్రవరి 28న రాజమహేంద్ర వరంలో కందుకూరి వీరేశలింగం అధ్యక్షులుగా, గిడుగు కార్యదర్శిగా "వర్తమానాంధ్ర భాషా ప్రవర్తక సమాజం" స్థాపించారు. 1924లో కాకినాడలోని ఆంధ్ర సాహిత్య పరిషత్తు అధికారికంగా వ్యావహారిక భాషా నిషేధాన్ని ఎత్తివేసింది. 1933లో గిడుగు రామమూర్తి సప్తతి మహోత్సవం ఆయన అభిమానులు, శిష్యులు రాజమహేంద్ర వరంలో బ్రహ్మాండంగా జరిపారు. తెలికచెర్ల వెంకటరత్నం సంపాదకుడుగా ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన 46 పరిశోధక వ్యాసాలతో వ్యాస సంగ్రహం అనే ఉద్గ్రంధాన్ని ఆయనకు సమర్పించారు. 1936 లో నవ్యసాహిత్య పరిషత్తు అనే సంస్థను ఆధునికులు స్థాపించి సృజనాత్మక రచనల్లో శిష్ట వ్యావహారికాన్ని ప్రోత్సహించే "ప్రతిభ" అనే సాహిత్యపత్రికను ప్రచురించారు. 1937లో తాపీ ధర్మారావు సంపాదకులుగా "జనవాణి" అనే పత్రిక కేవలం ఆధునిక ప్రమాణ భాషలోనే వార్తలు, సంపాదకీయాలు రాయటం మొదలు పెట్టింది. మనదేశంలో మొట్టమొదట ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబంలో ఒక శాఖ అయిన ముండా భాషల ఉపకుటుంబ భాషను శాస్త్రీయంగా పరిశీలించిన వాడు గిడుగు రామమూర్తి. ఆర్యభాషా వ్యవహర్తలు మన దేశానికి రాకముందు (క్రీ.పూ. 15వ శతాబ్ది) నుంచి వీళ్ళు మనదేశంలో స్థిరపడ్డారు. వీరిని "శబరు"లనే ఆదిమ జాతిగా ఐతరేయ బ్రాహ్మణం (క్రీ.పూ. 7వ శతాబ్ది) లో పేర్కొన్నారు. హైస్కూల్లో చరిత్రపాఠం చెప్పేరోజుల్లోనే దేవాలయాల్లో ఉన్న శాసనాల లిపిని స్వతంత్రంగా నేర్చుకుని చదివాడు. విషయ పరిశోధన చేసి వాటి ఆధారంగా ఎన్నో చారిత్రకాంశాలు, ముఖ్యంగా గాంగ వంశీయులను గురించి రామమూర్తి ఇంగ్లీషులో ప్రామాణిక వ్యాసాలు రాసి ప్రచురించారు. 1911లో గిడుగు 30 ఏళ్ళ సర్వీసుతో అధ్యాపక పదవి నుంచి స్వచ్ఛందంగా రిటైరయ్యాక, ఆధునికాంధ్ర భాషాసంస్కరణ వైపు దృష్టి మరల్చారు.

## "జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ పై వివిధ రాష్ట్రాల సంప్రదింపుల సమావేశం"

### సమావేశంలో 15 కీలక అంశాలపై ప్రస్తావించిన మల్లు భట్టి విక్రమార్క






శుక్రవారం నాడు న్యూ ఢిల్లీలోని కర్ణాటక భవన్లో కర్ణాటక ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన "జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ పై వివిధ రాష్ట్రాల సంప్రదింపుల సమావేశం" లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15 కీలక అంశాలను ఆయన సమావేశంలో ప్రస్తావించారు.

1. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రేట్ల హేతుబద్ధీకరణకు మద్దతు ఇవ్వడానికి మనమందరం సిద్ధంగా ఉన్నప్పటికీ.. సంక్షేమ పథకాలపై ప్రతికూల ప్రభావం చూపే నష్టం గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయి.

2. బహుళ పార్టీ వ్యవస్థ కలిగిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో.. ప్రతి రాష్ట్రం ముఖ్యమైనది. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, కేంద్రం నేరుగా లేదా కౌన్సిల్ ద్వారా రాష్ట్రాలను సంప్రదించి ఉండేది. కానీ.. దురదృష్టవశాత్తు రేటు హేతుబద్ధీకరణ ప్రకటన ఏకపక్షంగా జరిగింది.

3. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం. తెలంగాణకు చాలా నిధులు అవసరం. చాలా ఆకాంక్షలు ఉన్నాయి. మేము దశాబ్దాలుగా ఆందోళనకు దిగాము. చివరకు ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని పొందాము.

4. రాష్ట్రాన్ని బాగు చేయడానికి నిధులు అవసరం. సరైన పన్ను విధించడం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది.

5. రాష్ట్రాలకు ఆదాయం తగ్గుతుందని, దానికి పరిహారం చెల్లిస్తామని జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టారు.

6. 5 సంవత్సరాల కాలంలో జీఎస్టీ ద్వారా ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేశారు. తద్వారా పరిహార సెస్సును నిలిపివేయవచ్చు.

7. తెలంగాణ జీఎస్టీ ఆదాయం 2024-25 వరకు మాత్రమే 10 శాతం CAGR సాధించిందని గుర్తించాం. ఇది వ్యాట్‌లో 18 శాతం CAGR ఉంది.

8. తెలంగాణ ఆర్థిక చర్యల స్వేచ్ఛతో వ్యాట్‌ను కొనసాగించి ఉంటే.. 2024-25 సంవత్సరానికి ఆదాయం రూ.69,373 కోట్లు ఉండేది. జీఎస్టీ ద్వారా ఆదాయం రూ.42,443 కోట్లు మాత్రమే వచ్చింది.

9. రాష్ట్ర సొంత పన్ను ఆదాయంలో జీఎస్టీ వసూళ్లు 39 శాతమే. అందువల్ల, జీఎస్టీ రేట్లలో ఏదైనా తగ్గింపులు ఉంటే.. కేంద్ర ప్రభుత్వం కంటే రాష్ట్ర ఆదాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.

10. ప్రతిపాదిత రేటు హేతుబద్ధీకరణ కారణంగా తెలంగాణ రాష్ట్రం కనీసం రూ.5,100 కోట్లు నష్టపోతుందని అంచనా. విభజనతో పాటు, నష్టం దాదాపు రూ.7,000 కోట్లు ఉంటుంది. ఇది జీఎస్టీ ఆదాయంలో దాదాపు 15 శాతం. ఇది మొత్తం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

11. తెలంగాణ ఆదాయంలో 80 శాతం కంటే ఎక్కువ సంక్షేమ వ్యయం కోసం ఉద్దేశించబడింది.

12. తెలంగాణలో విలాసవంతమైన వస్తువులపై సెస్ వాటా రాష్ట్రానికి వచ్చే జీఎస్టీలో 15 శాతం మాత్రమే.

13. తెలంగాణ జీఎస్టీ, జీఎస్డీపీ నిష్పత్తి 2022-23లో 3.07 శాతం నుండి 2024-25లో 2.58 శాతానికి క్రమంగా తగ్గుతోంది. రేటు హేతుబద్ధీకరణ దీనిని మరింత తగ్గిస్తుంది.

14. రాష్ట్రాలకు పన్ను విధించడంలో స్వేచ్ఛ లేనప్పుడు, అంతరాన్ని తగ్గించడానికి అదనపు ఆదాయానికి తగిన విధానాన్ని ప్రవేశపెట్టకపోతే ఆర్థిక భారం భారీగా ఉంటుంది.

15. తెలంగాణ రేటు హేతుబద్ధీకరణకు మద్దతు ఇస్తుంది. కానీ.. రెండు తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలి.

(1) రాష్ట్రాల ఆదాయాలను రక్షించడం, రాష్ట్రాలు సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్యక్రమాలను కొనసాగించేలా తగిన పరిహార విధానాన్ని రూపొందించాలి.

(2) పన్ను తగ్గింపు / మినహాయింపు నిజంగా సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాల సమూహాలకు చేరేలా ఉండాలి.. అని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో.. కర్ణాటక – కృష్ణ బైరేగౌడ (రెవెన్యూ మంత్రి), తెలంగాణ – మల్లు భట్టి విక్రమార్క (ఉప ముఖ్యమంత్రి %c% ఆర్థిక మంత్రి), పంజాబ్ – హర్పాల్ సింగ్ చీమా (ఆర్థిక మంత్రి), కేరళ – కే. ఎన్. బాలగోపాల్ (ఆర్థిక మంత్రి), జార?ండ్ – రాధా కృష్ణ కిషోర్ (ఆర్థిక మంత్రి), తమిళనాడు – తంగం తెన్నరసు (ఆర్థిక మంత్రి), హిమాచల్ ప్రదేశ్ – రాజేష్ ధర్మాని (సాంకేతిక విద్యా మంత్రి), పశ్చిమ బెంగాల్ – ఉజ్జయిని దత్తా (రెసిడెంట్ కమిషనర్) లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం భట్టి విక్రమార్క విలేఖరులతో మాట్లాడారు. 'సెప్టెంబర్ 3వ తేదీన తమిళనాడు భవన్‌లో ఇదే అంశంపై బ్రేక్‌ఫాస్ట్ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అక్కడ కూడా కీలక అంశాలపై చర్చించి.. కేంద్రానికి నివేదిస్తాం. త్వరలోనే జరగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాలను లేవనెత్తుతాం. చాలా రాష్ట్రాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. అందుకే కేంద్రం జీఎస్టీ హేతుబద్ధీకరణ అంశంపై ఆలోచన చేసి.. సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. తెలంగాణలో సంభవించిన వరదలకు సంబంధించి.. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేశారు. త్వరలోనే ఆ నివేదికను కేంద్రానికి సమర్పించి.. సాయం కోరతాం' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## నిమ్స్‌లో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష





**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** నిమ్స్‌లో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష చేశారు. హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. నిమ్స్‌లో ఈ ఏడాది తొలి 7 నెలల్లో (జనవరి నుంచి జులై) 5 లక్షల 44 వేల మందికి వైద్య సేవలు అందించామని బీరప్ప తెలిపారు. ఇందులో సగానికిపైగా ఆరోగ్యశ్రీ, ఈజేహెచ్ఎస్ వంటి ప్రభుత్వ పథకాల కింద ఉచితంగా చికిత్స పొందారని ఆయన తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో, నిమ్స్‌కు వచ్చే పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని బీరప్ప వివరించారు. ఈ ఏడాది ఇప్పటికే వందకుపైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు కూడా చేశామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్, డాక్టర్లు, సిబ్బందిని మంత్రి అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో నిమ్స్‌కు వస్తున్న పేషెంట్ల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. వీలైనంత త్వరగా పేషెంట్లను అడ్మిట్ చేసుకుని, ట్రీట్‌మెంట్ అందించాలని సూచించారు. ఎమర్జెన్సీ వార్డుల్లో అవసరమైన చికిత్స అందించి, సంబంధిత వార్డుకు పేషెంట్‌ను షిఫ్ట్ చేయాలన్నారు. ప్రస్తుతం నిమ్స్ ఎమర్జెన్సీకి రోజుకు 80 నుంచి వంద మంది పేషెంట్లు వస్తున్నారని డైరెక్టర్ బీరప్ప తెలిపారు. ఇందులో సగం మందికిపైగా పేషెంట్లు ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొంది, పరిస్థితి విషమించాక చివరి నిమిషంలో నిమ్స్‌కు వస్తున్నారని బీరప్ప వెల్లడించారు. కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ ఆపరేషన్లు చేసి, పేషెంట్లు పూర్తిగా కోలుకోకముందే వారిని డిశ్చార్జ్ చేసి, నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌కు పంపిస్తున్నారని బీరప్ప వివరించారు. ఇలాంటి కేసుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎమర్జెన్సీకి వచ్చే పేషెంట్లలో నేరుగా నిమ్స్‌కు వచ్చే వారికి, ప్రభుత్వ హాస్పిటల్స్ నుంచి రిఫరల్‌పై వచ్చే వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ నుంచి వచ్చే పేషెంట్ల విషయంలోనూ సానుభూతితో వ్యవహరించి చికిత్స అందించాలన్నారు. ఆపరేషన్ల తర్వాత, చికిత్స మధ్యలో పేషెంట్లను డిశ్చార్జ్ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్, ఇతర ప్రభుత్వ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ల నడుమ సమన్వయం ఉండాలని, ఒక హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డులో బెడ్లు నిండుకున్నప్పుడు పేషెంట్‌ను మరో హాస్పిటల్‌కు రిఫర్ చేసే అక్కడ అడ్మిట్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేషెంట్‌ను రిఫర్ చేయడానికి ముందే అవసరమైన ప్రాథమిక చికిత్స అందించి, స్టెబుల్ చేయాలన్నారు. ఒక హాస్పిటల్ నుంచి మరో హాస్పిటల్‌కు పంపించేటప్పుడు ఆ పేషెంట్‌తో పాటు అవసరమైతే అంబులెన్స్‌లో ఒక డాక్టర్‌ను పంపించాలని మంత్రి సూచించారు. పేషెంట్ల అడ్మిషన్, రిఫరల్ విషయంలో డ్యూటీ డాక్టర్లు, ఆర్ఎంవోలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ వాణి, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజారావు డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక గణేష్ పూజలో పాల్గొన్నారు

**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారి స్వగ్రామం మావల లోని ఈశ్వర్ గణేష్ మండలి వారిచే ప్రతిష్టించిన గణనాథుడికి శుక్రవారం రోజున వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ఆయన సోదరులు ప్రశాంత్ రెడ్డి ఇరువురు దంపతులు స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, భారీ గరిక మాలతో స్వామివారిని అలంకరించడం జరిగింది. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు గణేష్ మండలి నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థికానికి ప్రమాద ఘంటికలు

తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఉద్యోగుల తొలగింపు అంటే ఆర్థిక సవాళ్లు లేదా పని లేకపోవడంవల్ల ఉద్యోగులను పని నుండి తీసివేయడం. ఈ భావన 1980 -90లలో వాటాదారుల విలువను పెంచడానికి ఖర్చు తగ్గించే వ్యూహంగా, విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఇది కంపెనీలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చినప్పటికీ, ఉద్యోగుల తొలగింపులు తరచుగా అనిశ్చితిని సృష్టించడం, ఉద్యోగ భద్రతను తగ్గించడం, ఉద్యోగుల ప్రేరణను, ధైర్యాన్ని దెబ్బతీస్తాయి. ఇటీవల కార్పొరేట్ సంస్థలు ఆర్థిక ఒత్తిళ్లు, పెట్టుబడిదారుల డిమాండ్లు, పునర్నిర్మాణం, కృత్రిమ మేధస్సు(ఎఐ), క్లౌడ్ కంప్యూటింగ్, స్థిరత్వం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల వైపు మారడం వల్ల ఉద్యోగుల తొలగింపులను అమలు చేస్తున్నాయి. భారతదేశంలో అతిపెద్ద ఐటి సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తన శ్రామిక శక్తిని 2%(దాదాపు 12,000 ఉద్యోగాలు) తగ్గిస్తోంది. అమేజాన్, మెటా, సిస్కో-చాముఖంఓశీఅ, వీమ్(10,000 ఉద్యోగ విరమణలు), సిస్కో కూడా తగ్గించుకున్నాయి. టెక్ సంస్థలతోపాటు, పిడబ్లుసి (ప్రతీఅఎవ ఘోవతీష్త్రశీబంవ జశీశీజువతీం) 1,500మంది అమెరికా ఉద్యోగులను తొలగించింది. రిటైల్, మీడియా (ఉదా., డిస్నీ, సిఎన్ఎన్), బయోటెక్ /ఫార్మా రంగాలు కూడా ఆర్థిక ఒత్తిళ్లు, కృత్రిమ మేధస్సు (ఎఐ) ఏకీకరణ, వ్యూహాత్మక మార్పుల కారణంగా విస్తృతమైన కోతలను చవిచూశాయి. వీడియో గేమ్ పరిశ్రమ 2022 నుండి 2025 మధ్యకాలం వరకు 35,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను కోల్పోయింది. 2025 మొదటి ఐదు నెలల్లో అమెరికాలోనే దాదాపు 7,00,000 ఉద్యోగాలు పోయాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 80% పెరుగుదలను సూచిస్తుంది. 2025లో కూడా టెక్ లేఆఫ్ బలంగా ఉంది, 2024తో పోలిస్తే ఎక్కువ ఉద్యోగాల తగ్గింపు ధోరణిని కొనసాగిస్తోంది. స్వతంత్ర ట్రాకర్ లేఆఫ్ట్ ప్రకారం, గత సంవత్సరం 549 కంపెనీలలో 1,50,000 కంటే ఎక్కువ టెక్ ఉద్యోగాలు తొలగించబడ్డాయి. 2025లో ఇప్పటివరకు 22,000 కంటే ఎక్కువ టెక్ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోయారు, ప్రతి నెలా తొలగింపులు జరుగుతున్నాయి. జనవరిలో 2,403 మంది, ఫిబ్రవరిలో 16,234 మంది, మార్చిలో 8,834 మంది, ఏప్రిల్‌లో 24,500 మంది, మేలో 10,397 మంది, జూన్‌లో 1,606 మంది, జులైలో 16,142 మంది ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటనలు ఉన్నాయి. ఈ వివరాలు టెక్ రంగంలో కొనసాగుతున్న అస్థిరతను నొక్కి చెబుతున్నవి. ఆకస్మిక తొలగింపులు ఉద్యోగులకు మాత్రమే కాకుండా చాలా విస్తృతమైన పరిణామాలను కలిగి ఉంటాయి. తరచుగా కార్మికులకు ఆర్థిక అస్థిరత, ప్రయోజనాల నష్టం ఆందోళన, ఒత్తిడి, నిరాశ వంటి మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కెరీర్ అంతరాయాలు సర్వసాధారణం. ముఖ్యంగా విస్తృతమైన కోతలను ఎదుర్కొంటున్న పరిశ్రమలలో, వ్యక్తులు తక్కువ జీతం లేదా సంబంధం లేని ఉద్యోగాలలోకి బలవంతంగా పంపబడతారు. కంపెనీలు కూడా తమంతట తాముగా ప్రతిష్ఠకు నష్టం, ఉత్పాదకత కోల్పోవడం, మిగిలిన సిబ్బందిలో తక్కువ నైతికత, చట్టపరమైన సమస్యలను ఎదుర్కోవచ్చు. విస్తృత స్థాయిలో ఉద్యోగుల తొలగింపులు అధిక నిరుద్యోగానికి, వినియోగదారుల ఖర్చు తగ్గడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థలకు హాని కలిగించడానికి దోహదం చేస్తాయి. ఫలితంగా మార్కెట్ అస్థిరత కూడా ఉండవచ్చు, సామాజికంగా ఉద్యోగుల తొలగింపులు అసమానతను తీవ్రతరం చేస్తాయి. ప్రజల నమ్మకాన్ని తగ్గిస్తాయి. బలమైన కార్మిక రక్షణలు, నియంత్రణ సంస్కరణల కోసం ఆందోళనలు రేకెత్తిస్తాయి. 2025లో భారతదేశం ముఖ్యంగా టెక్, స్టార్టప్ సమాచారం, సాంకేతికత (ఐటి) సేవల రంగాలలో గణనీయమైన తొలగింపులను చవిచూసింది. ప్రపంచ ఆర్థిక ఒత్తిళ్లు, ఎఐ ఆధారిత ఆటోమేషన్, నిధుల కొరత కార్పొరేట్ పునర్నిర్మాణం కారణంగా ఇది జరిగింది. సమాచారం, సాంకేతికత (ఐటి), సాఫ్ట్‌వేర్ సేవలలో, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) 12,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించింది -ఇది ఇప్పటివరకు అతిపెద్ద తగ్గింపు అయితే ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా, హిందుస్తాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ (హెచ్ఎల్‌సి) సంస్థలు టెక్ మార్జిన్ ఒత్తిళ్లు, ప్రపంచ ఒప్పందాలను ఆలస్యం చేయడం వల్ల నియామకాలను తగ్గించాయి లేదా సిబ్బందిని తొలగించాయి. పునర్నిర్మాణంలో భాగంగా కాగ్నిజెంట్ ఇండియా కూడా మిడిల్-మేనేజ్‌మెంట్ నియామకాలను తగ్గించింది. ప్రధాన నిధుల కొరతను ఎదుర్కొంటున్న స్టార్టప్ వ్యవస్థ ఆగస్టు 2025 నాటికి 17,000 కంటే ఎక్కువ తొలగింపులను చూసింది. బైజస్, ఓలా ఎలక్ట్రిక్, జొమాటో (బ్లింకిట్), ఉడాన్, మీషో, షేర్‌చాట్, అనాకాడెమీ వ్యాపార పునర్వ్యవస్థీకరణ కారణంగా ఉద్యోగ కోతలు విధించాయి. ఫిన్‌టెక్‌లో, పేటిఎం, రేజర్‌పే, ఫోన్‌పే ముఖ్య కార్యకలాపాలు, బ్యాకెండ్‌లో సిబ్బందిని తొలగించాయి. వీటిని తరచుగా ఎఐ భర్తీ చేసింది. రిటైల్, ఇ- కామర్స్‌లో, రిలయన్స్ రిటైల్, ఫ్యూచర్ గ్రూప్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ఇండియా వంటి సంస్థలు విస్తృత ఖర్చు, వ్యూహాత్మక సర్దుబాట్లలో భాగంగా బ్యాకెండ్ నియామకాలను నిశ్శబ్దంగా తగ్గించాయి. ఆర్థిక అనిశ్చితి, తరచుగా కార్పొరేట్ పునర్నిర్మాణాలు జరిగే సమయాల్లో, ఉద్యోగులు తమ వృత్తిపరమైన భవిష్యత్తును కాపాడుకోవడానికి చురుకైన కెరీర్ రక్షణ వ్యూహాలను అవలంబించడం చాలా అవసరం. ముఖ్యంగా, ఎఐ, సైబర్ సెక్యూరిటీ, క్లీన్ టెక్, డీప్ టెక్ వంటి అధిక- వృద్ధి రంగాలు చురుకుగా నియామకాలను కొనసాగిస్తున్నాయి, శిక్షణ, కెరీర్ పరివర్తనకు ఆశాజనకమైన మార్గాలను అందిస్తున్నాయి.

## కేసీఆర్ ప్రభుత్వంపై కాంగ్రెస్ అబద్ధాలు: కేటీఆర్ ఫైర్



తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బయటపెడుతూ పలు విషయాలను ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

ప్రతి నెలా రూ.7,000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నారనేది అబద్ధం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక దుష్ప్రచారానికి పాల్పడుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు రాష్ట్రం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (%జూ+%) నివేదిక ఈ వాదన తప్పని తేల్చిందని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణ భారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు.

వర్షాలతో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే.. సీఎం రేవంత్ విలాసాలపై దృష్టి

తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కేటీఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. రూ. 3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ. 1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని కేటీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ఆయన ట్వీట్ చేశారు.

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కేటీఆర్ ట్వీట్

కేటీఆర్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ ట్వీట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. "మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం" అని పేర్కొన్నారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణా స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్ శివసేన రెడ్డి ని కలిసిన గడ్డం శ్రీనివాసయాదవ్




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణా స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్ శివసేన రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ కన్‌టెస్టెడ్ అభ్యర్థి హైదరాబాద్ రెజ్లింగ్ అసోసియేషన్ ఛైర్మెన్ గడ్డం శ్రీనివాసయాదవ్ .ఈ సందర్భంగా హైదరాబాద్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆఫీస్ కొరకు ఒకరూం కేటాయించాలి రెజలర్ల ట్రేనింగ్ కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కొరడం జరిగినది. దీనికి తెలంగాణా స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్ శివసేన రెడ్డి సానుకూలంగా స్పందించారని తాను కూడ రెజ్‌లర్ అని అన్నారని తెలిపారు.

## రాజన్న ఆలయంలో హరికథ కార్యక్రమం ఘనంగా నిర్వహణ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో హరికథ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా నుంచి విచ్చేసిన వి. నాగరాణి భాగవతార్ ఈ సందర్భంగా ఆమె శ్రీ పార్వతి కళ్యాణం అనే పవిత్రమైన అంశంపై హరికథను భక్తి శ్రద్ధలతో వినిపించారు. హరికథ ప్రవచనంలో పరమేశ్వరుని దివ్య లీలలు, పార్వతి దేవి కళ్యాణ, మహిమలు అద్భుతంగా వినిపించారు. సంగీతం, తాత్వికత, ధార్మికతపరంగా శ్రోతలను ఆకట్టుకున్న ఈ హరికథ భక్తులకు గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తుల హాజరై పరమానందాన్ని ఆస్వాదించారు. ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో నిండిపోయింది.

దేవస్థాన అధికారులు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సమర్ధవంతంగా చేపట్టి, ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు తమ వంతు పాత్రను నిబద్ధతతో నిర్వహించారు.

## లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన జిల్లా స్పెషల్ అధికారి సాయికిరణ్ జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్.



**నిర్మల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి: ఆగష్టు 29** నిర్మల్ జిల్లా. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలకి ఇబ్బందులు కలగకుండా ప్రకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ అన్నారు. భైంసా పట్టణంలోని రావు నగర్ ఆటోనగర్ ప్రాంతాలను పరిశీలించారు. కురుస్తున్న భారీ వర్షాలతో గడ్డెన్న వాగు ప్రాజెక్ట్ కు ఇన్ ఫ్లో అధికంగా రావడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలడం జరుగుతుందని. లోతట్టు ప్రాంతాల ప్రజలకై ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారికి పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని.ఏవైన ఇబ్బందులు తలెత్తితే 9100577132 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచార ఇవ్వాలి. సహాయం కోసం ఎన్డీఆర్ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయని. దేగం వంతెనను . అందకురు బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. వంతెనలు రహదారుల నష్టాన్ని సర్వే చేపట్టడం జరుగుతుందని. రహదారులు దెబ్బతిన్న చోట శాశ్వత మరమ్మత్తులు చేయటం జరుగుతుందన్నారు. లోతట్టు ప్రాంతాలను సందర్శించిన వారిలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్. ఆర్ అండ్ బి డి ఈ సునీల్ కుమార్. మున్సిపాలిటీ కమిషనర్ రాజేష్ కుమార్. ఎమ్మార్వో ప్రవీణ్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలు అత్యవసర సమయంలో ఇంటి నుండి బయట వెళ్లాలని సూచించారు

# వచ్చేస్తున్న ఫ్యామిలీ కార్డులు

గుంటూరు, ఆగస్టు 29, ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలను పట్టాలు ఎక్కించారు ఏపీ సీఎం చంద్రబాబు. ఈ తరుణంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డ్, ఆధార్ కార్డు మాదిరిగా.. ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని నిర్ణయించారు. స్వయంగా ఆ విషయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వాస్తవానికి సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలకు వ్యతిరేకం అని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు చంద్రబాబు. పాలనను గాడిలో పెడుతూనే.. సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు. అధికారంలోకి వచ్చింది మొదలు సంక్షేమ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచి.. తనకంటూ ఒక కొత్త ముద్రను చాటుకున్నారు చంద్రబాబు. గతానికి భిన్నంగా వ్యవహరించారు. మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ మొత్తాన్ని ఏకకాలంలో నాలుగు వేల రూపాయలకు పెంచి చూపించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అసలు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చారని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ దానిని సుసాధ్యం చేసి చూపించారు చంద్రబాబు.చంద్రబాబు ట్రాక్ రికార్డును చూసుకుంటే పాలనాపరంగా ముద్ర చాటుకున్నారే తప్ప సంక్షేమ పథకాల విషయంలో.. పెద్దగా ప్రభావం చూపింది తక్కువ. కానీ 2019, 2024 మధ్య జరిగిన పరిణామాలు ఆయనలో మార్పుకు కారణమయ్యాయి. ప్రజలు అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కోరుకుంటున్నట్లు అర్థమైంది. అందుకే అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. అందులో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకే ఈ తరహా హామీలు ఇచ్చారని అంతా భావించారు. చివరకు సొంత పార్టీ శ్రేణులతో పాటు కూటమి పార్టీల శ్రేణులు కూడా అలానే భావించాయి. కానీ అనూహ్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు చంద్రబాబు. ముఖ్యంగా పింఛన్ మొత్తాన్ని 3,000 నుంచి 4 వేల రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబుదే. అంతకుముందు జగన్మోహన్ రెడ్డి ఏడాదికి రూ.250 పెంచుకుంటూ పోతూ.. మూడు వేల రూపాయలకు చేరుకున్నారే తప్ప.. ఏకకాలంలో పెంచలేకపోయారు. కానీ చంద్రబాబు మాత్రం మూడు వేల రూపాయల నుంచి ఏకకాలంలో 4వేల రూపాయలకు పెంచారు. మూడు నెలల బకాయిని సైతం అందించారు. అంతటితో చంద్రబాబు సంక్షేమం ఆగలేదు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆపై అన్న క్యాంటీన్ల ప్రారంభం వంటి పథకాలను అమలు చేశారు.అయితే చంద్రబాబు అమలు చేసిన పథకాల విషయంలో ప్రత్యర్థులు విరుద్ధంగా ప్రచారం చేశారు. ప్రధాన పథకాలను విస్మరించి.. తక్కువ ఖర్చుతో కూడిన పథకాలను మాత్రమే అమలు చేశారని ఆరోపణలు చేశారు. అందుకే చంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రధానమైన పథకాలకు శ్రీకారం చుట్టారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయల చొప్పున సాయం అందించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి కేంద్రం అమలు చేసిన పీఎం కిసాన్ తో కలిపి ఏడు వేల రూపాయలు అందించగలిగారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సైతం మొదలుపెట్టారు. ఏకకాలంలో 5 ఏపీఎస్ఆర్టీసీ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. తద్వారా సూపర్ సిక్స్ పథకాల్లో దాదాపు అన్ని పథకాలను అమలు చేశారు. ఇప్పుడు రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులు కింద మార్చి అందించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు ఇన్ని చేసిన చంద్రబాబు.. వారు గుర్తించే విధంగా సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి ఎంత వర్తించిందో తెలియజెప్పే విధంగా ఫ్యామిలీ కార్డ్ అందించాలని నిర్ణయించారు. ఒకవైపు అభివృద్ధి.. మంచి పాలన అందించి.. ఇప్పుడు ఫ్యామిలీ కార్డు ద్వారా ప్రతి కుటుంబం ఎంత లబ్ధి పొందిందో.. వారికి తెలియజెప్పే విధంగా తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.

# సుగాలి ఇష్యూ లిట్మస్ టెస్ట్....

కర్నూలు, ఆగస్గు 29, సోషల్ మీడియా హోరెత్తుతోంది. పవన్ న్యాయం చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.. 'సుగాలి ప్రీతి' తల్లి ఆమరణ దీక్షకు రెడీ కావడంతో అన్నీ వేళ్లు పవన్ కళ్యాణ్ వైపే చూపిస్తున్నాయి. గత ఎన్నికల వేళ ఏ వివాదాన్ని అయితే తీసుకొని రాజకీయంగా మైలేజ్ పొందిన జనసేనాని పవన్ కళ్యాణ్ ఇప్పుడే అదే ఆయన మెడకు చుట్టుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుగాలి ప్రీతి కేసు మరోసారి కీలక చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ విషయంలో వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.గత ఎన్నికల సమయంలో, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు, సుగాలి ప్రీతి తల్లికి 'తొలి సంతకం సుగాలి ప్రీతి కేసుపైనే ఉంటుంది' అని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అయితే, డిప్యూటీ సీఎం అయ్యి 14 నెలలు దాటినా, ఈ హామీ నెరవేరకపోవడం గమనార్హం. ప్రస్తుతం సుగాలి ప్రీతి తల్లి జనసేన రాష్ట్ర కార్యాలయం ముందు ధర్నాకు సిద్ధమవడం పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితానికే పెద్ద సవాలుగా మారింది

.ఒక రాజకీయ నాయకుడు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, అది వారి విశ్వసనీయతపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పవన్ కళ్యాణ్ స్వయంగా లేవనెత్తిన ఈ సున్నితమైన అంశంపై ఇప్పుడు మౌనం వహించడం, 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాడుకున్నారు, అధికారంలోకి వచ్చాక మర్చిపోయారు' అనే అపోహలను బలపరుస్తోంది. ఈ వ్యాఖ్య సుగాలి ప్రీతి తల్లి నుండి రావడం ఆయనకు మరింత ఇబ్బందికరంగా మారింది.జనసేన-టీడీపీ కూటమి అధికారంలో ఉన్నందున, పవన్ కళ్యాణ్ మౌనం కేవలం ఆయన వ్యక్తిగత ప్రతిష్టనే కాకుండా, మొత్తం కూటమి యొక్క ఇమేజ్‌ను కూడా దెబ్బతీసే ప్రమాదం ఉంది. ప్రజల్లో నమ్మకాన్ని నిలుపుకోవాలంటే, నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.సుగాలి ప్రీతి తల్లి ఉద్యమం మరింత ఉధృతమైతే, మీడియా, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తాయి. అప్పుడు పవన్ కళ్యాణ్ 'హామీలు ఇచ్చి నెరవేర్చని నాయకుడు' అనే ముద్ర నుండి బయటపడటం చాలా కష్టమవుతుంది. ఇది భవిష్యత్ ఎన్నికలలో జనసేన ? కూటమికి నష్టం కలిగించవచ్చు.మొత్తంమీద, సుగాలి ప్రీతి కేసు పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితానికి ఒక లిట్మస్ టెస్ట్. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే, ఆయన విశ్వసనీయత దెబ్బతినడం ఖాయం. ఈ సమస్యపై తక్షణమే స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే, ఆయన రాజకీయ భవిష్యత్తుకు డ్యామేజ్ తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఆమణరదీక్ష

లక్ష్మీ గార్డెన్ లో రాజు నాయక్, పార్వతి దంపతులు నివసించేవారు. వీరి కుమార్తె సుగాలి ప్రీతి భాయి కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదివేందుకు చేరింది. అక్కడ చదువుతుండగానే 2017 ఆగస్టు 19న ఆమె అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయినట్లు పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించింది. అయితే సుగాలి మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు.. తమ కూతురిపై పాఠశాల యజమాని కొడుకులు చేయకూడని పని చేసి చంపేశారని ఆరోపించారు. ప్రీతి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సైతం ఆమెపై దారుణం జరిగిందని స్పష్టం చేశారు. దీనిపై నివేదిక కూడా ఇచ్చారు.

ఈ ఆధారాలతో తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల యజమానితో పాటు అతడి కుమారులు నిందితులని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై అసలు విషయాలు తేల్చేందుకు అప్పటి కర్నూలు జిల్లా కలెక్టర్ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. అయితే మృతదేహం పై ఉన్న గాయాలు, అక్కడి దృశ్యాలపై కమిటీ అనుమానం వ్యక్తం చేసింది. ఆమెపై చెయ్యకూడని పని చేసి అంతమొందించారని నివేదిక ఇచ్చింది. అయితే అప్పుడు పోలీసులు రంగంలోకి దిగారు. నిందితులను అరెస్టు చేశారు. అయితే కేవలం 23 రోజులు మాత్రమే జైల్లో ఉన్నవారు బెయిల్ తెచ్చుకున్నారు. దీనిని నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు సుగాలి ప్రీతి తల్లిదండ్రులు. అటు తరువాత ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. అయితే విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ సుగాలి ప్రీతి తల్లిదండ్రులను పరామర్శించారు. ఆర్థిక సాయం కూడా చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులను అరెస్టు చేస్తామని.. కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న దాని గురించి ఇప్పుడు పట్టించుకోవడం లేదు. పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు తల్లిదండ్రులు వస్తున్న అపాయింట్మెంట్ దొరకడం లేదు. అందుకే సుగాలి ప్రీతి తల్లి పార్వతి దేవి ఈరోజు మీడియా ముందుకు వచ్చి మాట్లాడారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తామంటూ హెచ్చరించారు.

మరి ఈ పరిణామాలు ఎంతవరకు దారితీస్తాయో చూడాలి.

## టీడీపీకి కేంద్రమంత్రి పదవి..
## రాయలసీమకు ప్రాధాన్యం

తిరుపతి, ఆగస్టు 29, కేంద్ర మంత్రివర్గ విస్తరణకు ప్రధాని మోదీ ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. దసరాకు ముందే క్యాబినెట్ ను విస్తరించి.. మరింతమందికి పదవులు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. ఏడాది బీహార్ లో ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది తమిళనాడులో సైతం ఎన్నికలు రానున్నాయి. బీహార్లో ఎన్డీఏ కు ధీటుగా ఇండియా కూటమి ఉంది. అక్కడ అధికారాన్ని పదిలం చేసుకునేందుకు ఎన్డీఏ సర్వశక్తులు ఒడ్డుతోంది. అందులో భాగంగా వీలైనంత కేంద్ర మంత్రి పదవులు ఆ రాష్ట్రానికి ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు తమిళనాడులో అన్నా డీఎంకేతో కలిపి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని చూస్తోంది. అందుకే ఆ రాష్ట్రానికి చెందిన బిజెపి మాజీ చీఫ్ అన్నామలైకు కేంద్ర క్యాబినెట్లో చోటు ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. రాజ్యసభకు పంపించి కేంద్ర క్యాబినెట్ లోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు ఏపీకి సైతం ఈసారి ఒక మంత్రి పదవి ఇవ్వడం ఖాయమని సమాచారం.)టిడిపి కూటమి ఘనవిజయం సాధించింది. 21 ఎంపీ స్థానాలను సైతం కైవసం చేసుకుంది. 16 ఎంపీ స్థానాలను తెలుగుదేశం పార్టీ, మూడు పార్లమెంట్ స్థానాలను బిజెపి, రెండు స్థానాలతో జనసేన నిలిచింది. ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ఏపీలో కూటమి దోహదపడింది. ఏపీ నుంచి ముగ్గురు ఎంపీలకు కేంద్రమంత్రి పదవులు దక్కాయి. భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర మంత్రులు అయ్యారు. అయితే తెలుగుదేశం పార్టీకి మరో కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని మోడీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది.కింజరాపు రామ్మోహన్ నాయుడు ఉత్తరాంధ్రాకు చెందిన నేత. పెమ్మసాని చంద్రశేఖర్ కోస్తాంధ్రకు చెందిన ఎంపీ. అందుకే ఈసారి రాయలసీమకు మంత్రి పదవి ఇస్తారని తెలుస్తోంది. అయితే అనంతపురం తో పాటు చిత్తూరు ఎంపీ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అదే సమయంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేరు కూడా బయటకు వచ్చింది. మంచి వాగ్దాటి ఉన్న మహిళ నేతగా ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. లోక్సభలో సైతం తనదైన శైలిలో ప్రసంగిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులను సైతం గట్టిగానే ఎదుర్కొంటున్నారు. ఆపై విద్యాధికురాలు కూడా. కుటుంబ నేపథ్యం కూడా ఆమెకు కలిసి వస్తోంది. ఆది నుంచి బైరెడ్డి కుటుంబం తెలుగుదేశం పార్టీలో కొనసాగింది. శబరి తండ్రి రాజశేఖర్ రెడ్డి టిడిపిలోనే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. అందుకే చంద్రబాబు ఆమెకే ఈ పదవి ఇస్తారని తెగ ప్రచారం నడుస్తోంది. మరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# వరద నీటితో ఉరకలేస్తున్న గోదావరి

ఏలూరు అఖండ గౌతమి గోదావరి వరద నీటితో ఉరకలేస్తోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు ఉపనదుల వరద నీరు గోదావరిలో చేరడంతో వరద నీటిమట్టం గంట గంటకూ పెరుగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటిమట్టం గురువారం సాయంత్రం 38.60 అడుగులుగా నమోదైంది. అక్కడ నీటి ప్రవాహం 7,45,596 క్యూసెక్కులు ఉందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ఈ నీటిమట్టం మరింతగా పెరిగి మొదటి ప్రమాద హెచ్చరికను దాటే అవకాశం ఉందని అంచనావేస్తున్నారు. భద్రాచలం వద్ద నీటిమట్టం 38 అడుగులు దాటడంతో ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో పలు గ్రామాలు తిరిగి జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై వరద బాధిత గ్రామాలకు నిత్యావసరాలు పంపే చర్యలు చేపట్టింది. గోదావరి వరద పోలవరం ప్రాజక్టుకు చేరడంతో స్పిల్వే వద్ద ఎగువన 31.420 మీటర్లు, దిగువన 22.410 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ఎగువ కాఫర్డాం వద్ద 31.950 మీటర్లు, దిగువ కాఫర్ డ్యాం వద్ద 22.00 మీటర్ల నీరు ఉంది. దీంతో స్పిల్వే గేట్లు తెరిచి 7,41,269 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. గోదావరి వరదతో కుకునూరు, వేలేరుపాడు మండలాలకే ప్రధానంగా ముప్పు పొంచి ఉంది. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కె వెట్రిసెల్వి ఆదేశించారు. వరద పెరుగుతున్న దృష్ట్యా ప్రజలెవరూ నదిలోకి వెళ్లవద్దని, చేపలు పట్టడం ఈతకు వెళ్ళడం చేయవద్దని ఆమె ప్రజలకు సూచించారు. ఇప్పటికే అధికారులు ఆయా వరద బాధిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉన్నారని ఆమె తెలిపారు. ఇదిలా వుండగా ఏలూరు జిల్లా చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం వద్ద ఉన్న తమ్మిలేరు రిజర్వాయర్కు వరద నీరు భద్రాద్రి - కొత్తగూడెం జిల్లానుండి వచ్చి చేరుతోంది. తమ్మిలేరు ప్రాజక్టులో వరద నీటిమట్టం 341.38 అడుగులుగా నమోదయింది. ప్రాజక్టులోకి 648 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 58 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజక్టుకు సమాంతరంగా ఉన్న గోనెలవాగులో నీటి మట్టం 341.06 అడుగులుగా నమోదైంది. తమ్మిలేరు రిజర్వాయర్లోకి 353 అడుగులకు చేరుకుంటే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తుతం స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతున్నప్పటికీ, సత్తుపల్లి తాలూకాలోని బేతుపల్లి అలుగు భారీ వర్షాలకు నిండి వరద పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

# ప్రకృతి ప్రకోపాన్ని తగ్గించలేమా...

ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ నూరేళ్ళకో, 30 ఏళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. సముద్ర జలాలు లేని తెలంగాణ వరద జలాలతో శోక సంద్రమైం ది. కామారెడ్డిలో మొదటి అంతస్తు భవనాలను వరద నీరు ముంచేయడం ఏమిటీ? కామా, ఫుల్ స్టాప్ లేని వరదలు ఏ ప్రదేశాన్నయినా ఎపుడైనా తీవ్ర ఉధృతితో కబళించొచ్చనే సంకేతాలేనా? అనేవి విస్మ య ప్రశ్నలుగా మిగిలిపోతున్నాయి. ఈ ప్రశ్నలకు అనేక జవాబులు, విశ్లేషణలు, కారణాలు, వాదనలు రకరకాలుగా పోటెత్తుతున్నాయి. కామారెడ్డి, మెదక్, ములు గు సహా అనేక చోట్ల వరద గాయం 360 డిగ్రీల్లో మామూలుగా లేదు. ఎక్కడికక్కడ మానవ స్వార్థాలు, తప్పిదాలకు తోడు లో పభూయిష్ట విధానాలు స్ఫురణకు రావొ చ్చు. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా రెండు రోజుల్లోనే సాధారణ వర్షపా తా నికి అనేక రెట్లు అధికంగా కుండపోత కురిసింది. అది గణాంకాల్లో 60 సెంటీ మీట ర్ల మేర అయినప్పుడు ఎవరేం చేస్తారనే నిట్టూర్పులూ పారొచ్చు. నీటి కోసం రా ష్ట్రాల మధ్యరా జుకున్న వివాదాల ధ్వని వినిపిస్తుండగానే.. ఎటుచూసినా అదే నీరు ఏరులై పారి నేలను, ఆస్తులను, పంటలను ముంచెత్తడం చూస్తున్నాం. ఉదాహరణకు మనం బండిని సరిగ్గా నడిపిస్తే అది మన ల్ని క్షేమంగా గమ్యానికి చేరుస్తుంది. అయి తే అదే బండిని సక్రమంగా నడపకుండా, విచక్షణకు తిలోదకాలు ఇచ్చి ఇష్టారీతిన వాడేస్తే ఏదో ఒక ఘడియలో మొరాయిస్తుంది. సకాలంలో చేర్చాల్సిన చోటుకు చే ర్చకపోగా, ఆ బండిని తిరిగి మనమే మో యాల్సి వస్తుంది. వర్షం, వరదల నిర్వహణపై మనకు సోయి ఎలా ఉండాలనేది చె ప్పేందుకు ఈచిన్న థియరీచాలు.ప్రకృతి సంకేతాలను నిర్లక్ష్యం చేసినా, నిర్లిప్తంగా మెదిలినా, భక్తి శ్రద్ధ, గౌరవాలను విస్మరించినా అనర్థాలు తప్పవనే చర్చలు కొత్త కాదు. కానీ 30 ఏళ్లకో, నూరేళ్లకో ఇంతటి వరద విశ్వరూపాన్ని చూశామని బురద ఎండిపోయే దాకా కొన్ని దినాలు చెప్పుకొని అంతటితో వదిలేస్తే, మరలా తీరని వరదల నష్టం సంభవించదనే హామీని ఎవరూ ఇవ్వలేరు. తాత్కాలిక, సమీప, దీర్ఘకాలిక ప్రణాళికల యుక్తి కచ్చితంగా ఉండాలి.పాలకులు, ప్రతిపక్షాల పరస్పర నింద లు వేసుకోవడం చూస్తూనే ఉంటాం. వారి మాటల కుండపోతలకు తక్కువేం ఉండ దు. పదేళ్ళలో వారేం చేశారంటే.. ఎక్కువ కాలం పాలించిన, ఇపుడూ పాలన చేస్తున్న వారిదే పాపం అనే సారాంశంగా మాటకు మాట పోటెత్తుతుంది. ఈ రొటీన్ తీరుకు నీరొదిలి.. నీళ్లను కాపాడటానికి అదే సమయంలో ఇలాంటి గండాలు పునరావృతం కాకుండా ఉపాయాలు యోచించాలి.మ న పాలకుల విధానాలు భలే ఉంటాయి. రూ.వేల కోట్లతో కొత్త ప్రాజెక్టుల కట్టడంపై చూపించినంత ఆసక్తి.. ఇప్పటికే ఉన్నవాటి నిర్వహణ కోసం వెచ్చించడానికి మాత్రం మనసు రాదు. వందకు పైగా సంవత్సరాల చరిత్ర ఉన్న పోచారం డ్యామ్‌ను ఈసారి అత్యధిక వరద ముంచెత్తింది. సు మారు 1.82 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నట్టు ఓ అంచనా. ఇలాంటి జలాశయాల పటిష్టానికి మాత్రం నాయకులు ముందుకు రారు. మరో పక్షం రోజుల్లో వర్షాకాలం ము గుస్తుందనగా వరదలు కొత్త దారులను వెతుక్కోవడం చూస్తున్నాం. తెలంగాణలో గడిచిన 48 గంటల్లో ఆయా చోట్ల 200 మి.మీ. నుంచి 440 మి.మీ. వరకు వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎగువ మానేరు జలాశయం సామర్థ్యం సుమారు 2 టీఎంసీలు. అలాంటి ప్రాజెక్టులకు సరిపడా ఎన్నో టీఎంసీల నీరు దారి తప్పి వృథా అవడమే కాకుండా అనేక కష్టనష్టాలను చుట్టు ముట్టించింది.రాష్ట్రంలో గడిచిన రెండు రోజుల్లో మొత్తంగా సగటున 29.1 మి. మీ. వర్షపాతం రికార్డయింది. ఆగస్టు 21 నుంచి 27 వరకు వారం రోజుల్లో చాలా జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం నమోదైంది. ఆగస్టు సాధారణ సగటు వర్షపాతం సుమారు 210 మి.మీ. (ఒక నెల మొత్తం) కాగా.. గత రెండు రోజుల్లో కురిసిన వర్షం చూసుకుంటే దాదాపు 3-4 రె ట్లు ఎక్కువగా ఉంది. కామారెడ్డి, మెదక్, ములుగు జిల్లాల్లో 200 నుంచి -400 మి. మీ. వరకు పెద్ద మొత్తంలో వర్షం కురిసింది.ఇది సాధారణంతో పోలిస్తే 10 రె ట్లు ఎక్కువ. కామారెడ్డి జిల్లాలో బుధవా రం ఆర్గొండలో 418.3 మి.మీ., రాజంపేటలో 440. 5 మి.మీ. వర్షం, కామారెడ్డి టౌన్‌లో 308. 5 మి.మీ, భిక్నూర్‌లో 238 మి.మీ., లింగంపేటలో 120.3 మి. మీ., టెక్మాల్‌లో 183.3 మి.మీ., హవేలీఘనపూర్‌లో 316 మి.మీ. వర్షపాతం నమో దైంది. ఇది కచ్చితంగా సాధారణ వర్షాలు మాత్రం కావు. గత కొన్ని రోజులుగా మే ఘ విస్ఫోటం అనే పదం ఎక్కువగా వినిపిస్తుంది. రెండు నుంచి 4 గంటల్లో ఒకే ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదవ్వడాన్ని మేఘ విస్ఫోటం అని పిలుస్తారు. ఇలాంటివి ప్రకృతి వైపరీత్యాల వల్లే ఎక్కువగా సంభవిస్తున్నాయి.బెంగాల్ బేలో ఏర్పడిన సైక్లోనిక్ స ర్క్యులేషన్ కారణంగా తెలంగాణలో ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. నివాస ప్రాం తాలు, రవాణా మార్గాలు, రైల్వే లైన్లు, కాలువల గుండా తీవ్ర వరదలు సంభవించాయి. అనేక నివాసాలు, వాహనాలు, రోడ్లు, పంటలు, సామాజిక ఆస్తులు ప్రభావితమయ్యాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎ ఫ్ సహాయక బృందాలు కాపాడటం లో నిమగ్నమయ్యాయి.విపరీత వర్షాలు వ చ్చిన సమయంలో సమాజానికి ఇబ్బంది లేకుండా, అలాగే వరద నీరు వృథా కా కుండా ఆ నీటిని ఒడిసిపట్టుకునే ఉపాయాలపై నిరంతరం దృష్టి ఉంచాలి.

నాలా ల పునరుద్ధరణ, కాలువల్లో వ్యర్థాలు, ఆక్రమణల తొలగింపు వంటి సంస్కరణలతో జల ప్రవాహాలను సులభం చేయాలి. రాజధాని మొదలు చిట్ట చివరి టౌనూ, మం డలం వరకూ ఆసాంతం ప్రకృతి ధర్మానికి అనుగుణంగా ప్రణాళికా యుక్తి కావాలి.

# విజయనగరంలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



విజయనగరంలో రైల్వేస్టేషన్ సిగ్నల్ వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. మూడు బోగీలు ట్రాక్ పక్కకి ఒరిగిపోయాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది.

# విశాఖలో నడి రోడ్డుపై ఆర్టీసీ బస్సు దగ్ధం

విశాఖ విశాఖ ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు దగ్ధమైంది. శుక్రవారం ఉదయం కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న బస్సు నుంచి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. గుర్తించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేసి ప్రయాణికులను కిందకు దింపేశాడు. అందరూ చూస్తుండగానే బస్సు కాలిపోయింది. ఇంజిన్ నుంచి మంటలు రావడంతోనే ప్రమాదం జరిగినట్లు డ్రైవర్ పేర్కొన్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.

# స్మిత కు ఏమైంది... 6 నెలల లాంగ్ లీవ్



హైదరాబాద్, ఆగస్టు 29, కెసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చినప్పుడు.. తెలంగాణలో ముఖ్యంగా సీఎంవోలో స్మిత సబర్వాల్ చక్రం తిప్పారు. మిషన్ భగీరథ ప్రత్యేక అధికారిగా ఆమె రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. అప్పట్లో ఒకానొక సందర్భంలో ఆమె నెక్స్ట్ టు సీఎం గా ఉండేవారు. ఈమెతో పాటు ప్రియాంక వర్గీస్ అనే మహిళ అధికారిణి కూడా అత్యంత కీలకంగా వ్యవహరించేవారు. స్మితా సబర్వాల్ ను కించపరుస్తూ ఓ మ్యాగజిన్ అడ్డగోలుగా కార్టూన్ ప్రచురించినప్పుడు.. లీగల్ నోటీసులు పంపించారు. అయితే ఈ కేసు విచారణకు స్మిత సబర్వాల్ ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఉపయోగించారు. దీనినిబట్టి అప్పటి ప్రభుత్వంలో ఆమె స్థాయి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.రేవంత్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్మితను పక్కన పెట్టారు. ప్రాధాన్యం లేని పోస్టు కట్టబెట్టారు. అయితే పలు సందర్భాల్లో స్మిత తన అసంతృప్తిని పరోక్షంగా వ్యక్తం చేస్తూనే ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం కొలువుదీరిన తొలి రోజుల్లో కీలకమైన ఫైల్స్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్మిత సహకరించలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. పైగా కల్లబొల్లి కబుర్లు చెప్పారని కొంతమంది మంత్రులు వ్యాఖ్యానించడం విశేషం.. అప్రధాన్య పోస్ట్ కేటాయించిన తర్వాత స్మిత ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు చేయడం మొదలుపెట్టారు. వాటిని సహజంగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ప్రధానంగా ప్రచారం చేయడం మొదలుపెట్టింది. ఇది కొద్ది రోజుల వరకు విజయవంతంగా నడిచింది. ఆ తర్వాత ప్రభుత్వం సీరియస్ గా దృష్టి సారించడంతో స్మిత తన దూకుడు తగ్గించుకోవలసి వచ్చింది. అయితే ఇప్పుడు స్మిత వార్తల్లో వ్యక్తిగా నిలిచారు.. ఆమె ఒక సెల్ఫీ వీడియోలో తన ఆవేదనను వ్యక్తం చేశారు..స్మిత సబర్వాల్ ప్రస్తుతం లాంగ్ లీవ్ లో ఉన్నారు. ప్రభుత్వం ఆమెకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేసింది. ఆగస్టు ఒకటి నుంచి వచ్చే ఏడాది జనవరి 31 వరకు ఆమె సెలవులో ఉంటారు. ఆమె ధమనులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఆమెకు వచ్చిన వ్యాధిని వెర్టెబ్రల్ ఆర్టిరీ డిసెక్షన్ అని పిలుస్తారు. ఈ వ్యాధి సోకిన వారికి వెన్నుపూస ధమని తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మెదడు, వెన్నెముకకు ఆక్సిజన్ సరఫరా చేసే ఈ ధమనిలో మూడు కణజాల పొరలలో ఒకటి లేదా రెండు చీలిపోతాయి. అందువల్ల రక్త ప్రవాహం ప్రభావితమవుతుంది. ఆక్సిజన్ కూడా మెదడుకు సరిగ్గా ఉండదు. వెన్నెముక కూడా ప్రభావితమవుతుంది. ఇది ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది. అరుదైన సందర్భాల్లో ప్రాణాలు కూడా పోవచ్చు. ప్రస్తుతం ఈ వ్యాధికి స్మిత సబర్వాల్ చికిత్స తీసుకుంటున్నారు.." ఇది చాలా నొప్పితో కూడుకున్న ప్రక్రియ. కొన్ని నెలలుగా నేను ఈ వ్యాధితో బాధపడుతున్నాను. చికిత్స పూర్తి అయిన తర్వాత నేను మళ్ళీ బలంగా రూపాంతరం చెందుతానని" సెల్ఫీ వీడియోలో స్మిత తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్మిత సెల్ఫీ వీడియో నేపథ్యంలో నెట్టింట రకరకాల చర్చలు జరుగుతున్నాయి.

# దారి మళ్లుతున్న సీఎంఆర్ఎఫ్ ఫండ్స్

నల్గొండ, ఆగస్టు 29, ఆపదలో ఉన్నప్పుడు.. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ పేరుతో ఆర్థిక సహాయం చేస్తూ ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో వివిధ కారణాలవల్ల ఆసుపత్రుల పాలైనవారు.. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రభుత్వ సహాయం కోసం సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. దరఖాస్తులను పరిశీలించి.. వైద్య ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా అంచనావేసి.. ప్రభుత్వం తన తరపున ఆర్థిక సహాయం అందిస్తూ ఉంటుంది. అయితే ఎంతో గొప్ప లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో కొందరు పందికొక్కులు ప్రవేశించారు. ఫలితంగా ఈ పథకం లక్ష్యాన్ని పక్కదారి పట్టించారు. ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులను సొంతానికి వాడుకొని.. లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టారు.సూర్యాపేట జిల్లా కోదాడలో సీఎం అఫ్ చెక్కుల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణాన్ని సిసిఎస్ పోలీసులు చేదించారు. చెక్కుల కుంభకోణంలో ఆరుగురు సభ్యులున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి కోదాడ పట్టణ పరిధిలో పలువురికి 44 చెక్కులు మంజూరు కాగా.. అందులో 38 చెక్కులను ఈ ముఠా విత్ డ్రా చేసింది.మరో ఆరు చెక్కులను డ్రా చేయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఏకంగా తొమ్మిది లక్షల నగదు.. 6 స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.కోదాడ పట్టణంలో పలువురు రాజకీయ నాయకులు ఈ చెక్కులను కాజేయడానికి ఒక ముఠాగా ఏర్పడ్డారు. సీఎంఆర్ పథకానికి అప్లై చేసుకున్న లబ్ధిదారుల వివరాలను తమకు అనుకూలంగా వీరు మార్చేసేవారు. ఆ తర్వాత ఆ డబ్బులను వేరే ఖాతాలోకి మళ్లించేవారు. కొంతకాలంగా ఈ ముఠా ఈ దందాను దర్జాగా కొనసాగిస్తుంది. సిఎంఆర్ఎఫ్ చెక్కులు సంబంధిత ప్రజా ప్రతినిధి కార్యాలయానికి రావడమే ఆలస్యం.. ఆ చెక్కులను పంపిణీ చేస్తామని మీరు తీసుకుంటారు. ఆ తర్వాత ఆ చెక్కులను దరఖాస్తు చేసుకున్న వ్యక్తిని కాదని.. అతడి ఇంటి పేరుకు దగ్గరగా ఉండే వ్యక్తుల ఖాతాకు నగదు బదిలీ చేస్తారు. బ్యాంకు ఖాతా నెంబర్ పూర్తిగా మార్చేసి అసలు వ్యక్తి ఖాతాలో కాకుండా.. తమ ముఠాలో ఉన్న వ్యక్తి ఖాతాలోకి డబ్బులను బదిలీ చేస్తున్నారు. ఆ తర్వాత ఆ డబ్బులు విత్ డ్రా చేసుకొని వాటాలు వేసుకొని పంచుకుంటున్నారు. ఇటీవల ఓ లబ్ధిదారుడికి చెక్కు మంజూరైన.. అతడికి ఇవ్వలేదు. ఈ విషయాన్ని అతడు పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా.. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

# యాదగిరిగుట్టలో డిజిటల్ సైనేజ్ విప్లవం

## యాదాద్రి ఆలయంలో డిజిటల్ స్క్రీన్‌ల ప్రారంభం




**యాదగిరిగుట్టప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 29,** 2025:యాత్రికుల అనుభవాన్ని మెరుగుపరచి, ఆలయ పరిపాలనను బలోపేతం చేయాలనే లక్ష్యంతో దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శైలజా రమయ్యర్, IAS మరియు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. హనుమంతరావు, IAS ఆధ్వర్యంలో ఈ రోజు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో (యాదగిరిగుట్ట), యాదాద్రి తిరుమల దేవస్థానం (YTD)లో అత్యాధునిక డిజిటల్ స్క్రీన్‌లను ప్రారంభించారు.

మందిరాలలో డిజిటల్ సైనేజ్ సొల్యూషన్లను ప్రవేశపెట్టడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు. దీని ద్వారా భక్తులకు రియల్-టైమ్ సమాచారం, ఆలయ సమయ పట్టికలు మరియు ఇతర ముఖ్య ప్రకటనలు సమర్థవంతంగా, పర్యావరణహితంగా చేరవేయబడతాయి. ఈ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్ట్‌ను 5th ఎస్టేట్ మీడియా రూపకల్పన చేసి అమలు చేసింది. ఈ సంస్థ స్థాపకులు సంకేపల్లి రలిత్ రెడ్డి, కుమారి జి. నిరూపమ వర్మ, పి. అర్జున్ రెడ్డి. ఈ వినూత్న డిజిటల్ ఇన్‌స్టాలేషన్లు ఆలయ ప్రాంగణంలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేయబడి, యాత్రికులతో సమర్థవంతమైన కమ్యూనికేషన్ మరియు అనుసంధానం సాధించడానికి దోహదపడుతున్నాయి.




ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు:

ఎస్. వెంకట్‌రావు, IAS, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, యాదాద్రి దేవస్థానం

డి. భాస్కర్ శర్మ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

వి.వి. రామారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, YTD

బి. నరసింహ మూర్తి, చైర్మన్, యాదాద్రి దేవస్థానం

ఈ సందర్భంగా శ్రీమతి శైలజా రమయ్యర్, IAS మాట్లాడుతూ,"ఆలయ పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేయడం ఒక ఆదర్శ ప్రయత్నం. ఇది సంప్రదాయం మరియు ఆధునికతల సమన్వయానికి నిదర్శనం," అని తెలిపారు.

ఈ కార్యక్రమం తెలంగాణ ఆలయాల ఆధునీకరణ దిశగా ఒక ప్రగతిశీల అడుగు. ప్రతి సంవత్సరం యాదాద్రిని సందర్శించే లక్షలాది భక్తులకు సులభతరం, సమగ్రమైన సమాచారాన్ని అందించడంలో ఈ ప్రాజెక్ట్ మైలురాయిగా నిలుస్తుంది.

# పోటీకి సై అంటున్న యువత

మహబూబ్ నగర్, ఆగస్టు 29, స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పెట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పం చ్, ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. గ్రామా ల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తూనే రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీల నుంచి అవకాశం రాకుంటేస్వతంత్రంగానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు.గ్రామాల వారిగా ఉన్న ఓట్లను పరిశీలిస్తూనే ఆ యా వర్గాల వారితో మంతనాలు జరుపుతూ పోటీకి సన్నద్ధ మవుతున్నారు. గతం లో పని చేసిన మాజీ ప్రజా ప్రతినిధులకు ధీ టుగానే పోటీ చేసేందుకు తగిన ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఉన్నత విద్యావంతులతో పాటు వ్యాపారాల్లో ఉన్నవారు ఈ పదవు లపై దృష్టిపెట్టి గట్టి ప్రయత్నాలు చేస్తున్నా రు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు కలుస్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు.వనపర్తి, గద్వాల జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై యువ నేతలు నజర్ పెట్టారు. గ్రామాల్లో కీలకమైన సర్పంచ్, ఎంపీ టీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

గ్రామాల్లో ఉంటూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తూనే రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీ చేసేందుకు ప్ర యత్నాలు చేస్తు న్నారు.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎ స్, బీజేపీల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతు న్నారు. పార్టీల నుంచి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా బరిలో నిలిచేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, మంత్రులను కలు స్తూ పోటీకి సిద్ధం అవుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే వనపర్తి, గద్వాల జిల్లా పరిధిలో ఈ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టేందుకు అధికారులు ఆ దిశగా తమ పనులను చేసుకుంటున్నారు. ఆయా జిల్లాల పరిధి లో గ్రామాలకు అనుగుణంగా ఓటరు జాబి తా లను ప్రకటించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను కూడా సిద్ధం చేశారు. బ్యాలెట్ పేపర్ల పనులకు సంబంధించిన ఆ ర్డర్ పనిని పూర్తి చేసే దిశలో ఉన్నారు.ప్రభు త్వం బీసీ రిజర్వేషన్ ను ప్రకటించి ఎన్నికలకు ఆదేశాలు ఇవ్వగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే వి ధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు . గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలతో పాటు మండల స్థాయి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించే విధంగా అన్ని సిద్ధం చేశారు. ప్రభు త్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుండడంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎక్కువ మంది యువ నేతలు సిద్ధమవుతున్నారు.గతంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీ టీసీలుగా పనిచేసిన వారితో పాటు కొత్తతరం నేతలు ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీ క్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో కీలకం గా ఉన్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులపై దృష్టి పెట్టి పనులను చేసుకుంటున్నారు. ప్రధాన పార్టీ లైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.ఆయా పార్టీలో విద్యార్థి, యువజన విభాగాల్లో పనిచేసిన నేతలతో పాటు పార్టీ గ్రామ, మండల శాఖ, జిల్లా శాఖలో పనిచేసిన కీలక యువ నేతలు ఈ పోటీ కోసం ఏ ర్పట్లను చేసుకుంటు న్నారు. ప్రభుత్వం ప్రకటించే రిజర్వేషన్లకు అనుగుణంగా గ్రామాల్లో పోటీకి సిద్ధమవుతు న్నారు.సర్పంచ్, ఎంపీటీసీగా, జెడ్పీటీసీగా ఎన్ని కయితే ఐదేళ్ల పా టు పదవుల్లో ఉండే అవకాశం ఉండటంతో యువకులు ఎక్కువగా దృష్టి పెట్టా రు. ఒక్కసారి స్థానిక సంస్థల ఎన్నిక ల్లో ఎంపికయితే భవిష్యత్ లో మరిన్ని అవకాశాలు వచ్చే అవకాశం ఉండటంతో విద్యావంతులు, చేసుకునే యువత మొగ్గు చూపుతున్నారు.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన ముందస్తుగానే పోటీ కోసం యువ నాయకులు తమ ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ఈ పదవులకు ఎంపిక అయితే రాజకీయంగా ఎదిగే అవకాశం ఉండటంతో ఎంతయినా ఖర్చు చే సేందుకు సిద్ధమవుతున్నారు. గడిచిన కొన్ని నెలలుగా గ్రామాల్లో ఉండి కార్యక్రమాల నునిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సామాజిక స మీకరణాలకు అనుగుణంగా వారి మద్దతు ను కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.గ్రా మాల్లో కొంతమేర ఖర్చుపెడుతూ పోటీకి స న్నద్ధమవుతున్నారు. గ్రామాల్లో జరిగే పెళ్లిళ నుంచి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నా రు. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకుంటే సతీమణులతో పాటు కుటుంబంలోని ఎవరినైనా పోటీలో ఉండే విధంగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మండల పరిషత్ అధ్యక్షుడు, జడ్పిటీసీ పదవులపై దృష్టి ప్రయత్నా లు చేస్తున్నారు. పోటికోసం ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తున్నారు.అధికార పార్టీ నుంచే కాకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి కూడా పోటీ కోసం ఎక్కువ మంది సిద్ధమవుతున్నారు.

ప్రభుత్వం ఈ ఎన్నిక లపై తీసుకునే నిర్ణయం ఆధారంగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొంత మంది యువ నేతలు ఈ పార్టీల నుంచి అవకాశం రాకుంటే స్వతంత్రంగానైనా పోటీకి సన్నద్ధమవు తున్నారు.గ్రామ స్థాయిలో సర్పంచ్ కీలకం కావడం వల్ల పనులు చేసే అవకాశం ఉంటుందని వారు భావిస్తున్నారు. పదవిలో ఉంటే అవకాశాలు ఎక్కువగా వస్తాయని ఈ పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మొ త్తంగా జిల్లా పరిధిలో స్థానిక సంస్థలు ఎప్పు డు నిర్వహించిన సీనియర్ నేతలకు మాత్రం యువత నుంచి ఈ దఫా పోటీ తప్పే పరిస్థితి లేదు.

# భాగ్యనగరానికి బీచ్...

హైదరాబాద్, ఆగస్టు 29,పర్యాటకులను ఆకర్షించే అద్భుతమైన చారిత్రక కట్టడాలు, సంస్కృతికి హైదరాబాద్ ప్రసిద్ధి చెందింది. అయితే, సముద్ర తీరం లేకపోవడంతో బీచ్ అనుభూతిని పొందాలంటే నగరవాసులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇకపై ఆ అవసరం లేదు. ముత్యాల నగరానికి త్వరలో కృ త్రిమ బీచ్ అందాలు తోడవ్వబోతున్నాయి.ఈ కృత్రిమ బీచ్‌ను నిజమైన బీచ్‌కు ఏమాత్రం తగ్గకుండా రూపొందించనున్నారు. ఇక్కడ సందర్శకుల కోసం అనేక ఆకర్షణీయమైన ఏర్పాట్లు చేయబోతున్నా రు. జల విలాసాలు... ఈ ప్రాజెక్టులో ము ఖ్యంగా ఆకట్టుకునే అంశం నీటిపై తేలియాడే విల్లాలు. వీటితో పాటు హోటళ్లు, రెస్టారెంట్లు కూడా ఏర్పాటు చేస్తారు. సాహస క్రీడలు... థ్రిల్ కోరుకునే వారి కోసం బంగీ జంపింగ్, స్కేటింగ్, సెయిలింగ్ వంటి సాహస క్రీడలు అందుబాటులో ఉంటాయి.వీటికి తోడు ప్రత్యేకంగా వింటర్ స్పోర్ట్స్‌ను కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. కుటుంబ వినోదం... కుటుంబంతో కలిసి ఆనందించేందుకు వీలుగా పార్కులు, పిల్లల ఆట స్థలా లు, సైక్లింగ్ జోన్లు, జాగింగ్ ట్రాక్లు ఉంటా యి. అదనపు ఆకర్షణలు.. ఫుడ్ కోర్టులు, థియేటర్లు, అలంకార ఫౌంటెన్లు, వేవ్ పూల్స్ వంటి విశ్రాంతి స్థలాలు సందర్శకులను కట్టిపడేస్తాయి. అన్ని రకాల సదుపాయాలతో ఇది కేవలం ఒక బీచ్గా కాకుండా, ఒక సంపూర్ణ వినోద కేంద్రంగా మారబోతోంది.ఔటర్ రింగ్ రోడ్కు సమీపంలో ఉండటంతో నగరంలో ఎక్కడి నుంచైనా సులభంగా చేరుకునే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయి తే హైదరాబాద్ పర్యాటక రంగంలో కొత్త అధ్యాయం మొదలవుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.హైదరాబాద్‌లో మొట్టమొదటి అర్టిఫిషియల్ బీచ్ ఈ ఏడాది డిసెంబర్‌లో కొత్వాల్ గూడ వద్ద ప్రారంభం కానుంది. రూ.225 కోట్ల బడ్జెట్‌తో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్, సముద్ర తీర అనుభవాన్ని అందించే మానవ నిర్మిత సరస్సు. ఇక్కడ అడ్వెంచర్ స్పోర్ట్స్, ఫ్లోటింగ్ విల్లాస్, వేవ్ పూల్స్ వంటి సౌకర్యాలతో నగరవాసులకు వారాంతపు వినోదాన్ని అందించనుంది.సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ అర్టిఫిషియల్ బీచ్, సముద్ర తీరాన్ని పోలిన అనుభవాన్ని అందించేలా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి చూపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్‌టీడీసీ) ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్ర టూరిజం రంగంలో కీలకమైన అడుగుగా చెబుతున్నారు. ఈ అర్టిఫిషియల్ బీచ్ కేవలం ఇసుక , నీటితో మాత్రమే పరిమితం కాదు. ఇందులో ఫ్లోటింగ్ విల్లాస్, స్టార్-కేటగిరీ హోటళ్లు, వేవ్ పూల్స్, ఫుడ్ కోర్టులు, థియేట్రికల్ వేదికలు, డెకరేటివ్ ఫౌంటైన్స్, పార్కులు, సైక్లింగ్ ట్రాకలు, స్కేటింగ్, బంజీ జంపింగ్, సెయిలింగ్, సిమ్యులేటెడ్ వింటర్ స్పోర్ట్స్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఈ సౌకర్యాలు కుటుంబాలకు ఒక రోజంతా ఆనందించే అనుభవాన్ని అందించేలా సిద్ధం చేస్తారు. తెలంగాణలో టూరిజం రూ. 15,000 కోట్ల స్థాయిలో ఉంది. ఈ అర్టిఫిషియల్ బీచ్ ప్రాజెక్ట్ హైదరాబాద్‌ను గ్లోబల్ టూరిజం మ్యాప్‌లో ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ నగరవాసులకు నగరం వెలుపల ప్రయాణం చేయకుండానే వారాంత వినోదాన్ని అందించడంతో పాటు, హైదరాబాద్‌ను ఒక డైనమిక్ అర్బన్ రిట్రీట్‌గా రూపొందించనుంది.

# వరంగల్ అభివృద్ధికి 5 వేల కోట్లు

వరంగల్ ఆగస్టు 29, గ్రేటర్ వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం రూ.5 వేల కోట్లను కేటాయించినట్లు వరంగల్ జిల్లా ఇన్‌చార్జి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు. వీటిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.4100 కేటాయించినట్లు తెలిపారు. త్వరలో వీటి పనులు ప్రారంభిస్తామన్నారు. వరంగల్ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన మంత్రి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇప్పటికే వరంగల్ ప్రజల చిరకాల కోరికగా ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్ కలను సాకారం చేయబోతున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తోంది. ఇందులో భాగంగా రూ. 4,100 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ ఇన్‌ఛార్జ్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన ఈ విషయాలను వెల్లడించారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి మొత్తం రూ. 5 వేల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

వరంగల్ వాసుల చిరకాల కల అయిన మామునూర్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం త్వరలో సాకారం కానుందని మంత్రి తెలిపారు. విమానాశ్రయ భూసేకరణ కోసం ఇప్పటికే రూ.205 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. అలాగే.. జిల్లాలో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కొత్త బస్టాండ్, కాళోజీ కళాక్షేత్రం, నర్సంపేటలోని మెడికల్ కాలేజీ వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి చెప్పారు. భద్రకాళి ఆలయ మాడవీధులు, రాజగోపురాలు, చెరువు ఆధునీకరణ పనులతో పాటు, మత్స్య పరిశ్రమను ప్రోత్సహించడానికి వివిధ చెరువులలో 82 లక్షల చేప పిల్లలను వేసి 16 వేల మంది మత్స్యకారులకు లబ్ధి చేకూర్చినట్లు పేర్కొన్నారు.మహిళా సాధికారతలో భాగంగా.. బ్యాంక్ లింకేజ్ కింద 7,933 స్వశక్తి మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి రూ. 475 కోట్ల రుణాలు మంజూరు చేయడం వరంగల్ జిల్లాకు గర్వకారణమని మంత్రి అన్నారు. ఈ విషయంలో జిల్లాకు అవార్డులు రావడం అభినందనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా.. జిల్లాలో 5 వేల ఎకరాల్లో పామ్ ఆయిల్ తోటలను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ ఏడాది 31 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఇక దీంతో పాటు.. మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని గుర్తు చేశారు. దీని ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని.. ఎప్పుడూ లేని విధంగా తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగిందన్నారు. వీటితో పాటు.. రూ.500లకే గ్యాస్ సిలిండర్ కూడా అందిస్తున్నామన్నారు. మహాలక్ష్మి పథకంలో ఉప పథకం అయిన మహిళలకు ఆర్థిక భరోసా కింద నెలకు రూ.2,500 అందించనున్నారు. దీనిని కూడా త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

# నిద్రమత్తులో పీసీబీ....

మెదక్, ఆగస్టు 29, పరిశ్రమ నుండి వెలువడే ధూళి, బూడిద గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేస్తోంది. నిబంధనల మేరకు ప రిశ్రమలు ఎలాంటి కాలుష్యాన్ని వెదజల్లకుం డా చర్యలు చేపట్టాలి. కానీ ఇక్కడ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీం తో పరిశ్రమ యాజమాన్యం ఇష్టారీతిగా కా లుష్యాన్ని వెదజల్లుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.గుమ్మడిదల మం డలంలోని మంబాపూర్ గ్రామంలో తిరుమల పేపర్ పరిశ్రమ నుండి వస్తున్న నల్లటి బూడిద ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారింది. వర్షం పడితే చాలు ఈ బూడిద నీటిలో కలిసిపోయి పంట పొలాలు నష్టపోతున్నామని గ్రామస్తులు, రైతులు వాపో తున్నారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న ధూళి, పొగల వల్ల పక్కనే ఉన్న పంట పొ లాలు నాశనం అవుతుండగా పశువులు కూ డా అనారోగ్యానికి గురవుతున్నాయి.చిన్నపాటి వర్షం కురిసినా పరిశ్రమ నుంచి వచ్చే రసాయన బూడిద వర్షపు నీటితో కలసి పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. దీంతో పం టలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. పటేల్ చెరువులోకి కూడా బూడిద కలిసిపోవడం వల్ల చెరువు నీటిని తాగే పశువులు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నాయి.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ రాత్రింబవళ్లు పరిశ్రమ నుంచి వచ్చే బూడిద కారణంగా ఇంటి బయట ఉన్న నీళ్ల డ్రమ్ములు, బట్టలు నల్లగా మారుతున్నాయని తెలిపారు. పిల్లలు, వృద్ధులు దగ్గు, దమ్ము, ఊపిరితిత్తుల సమస్యలతో బా ధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు కాలుష్య నియంత్రణ అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మంబాపూర్లో ఉన్న తిరుమల పేపర్ పరిశ్రమ నుండి కాలుష్యభరితమైన బూడిద విపరీతంగా రావడంతో తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. పరిశ్రమ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తూ కనీసం తనఖీలు కూడా చేయడం లేదని వాపోయారు. పరిశ్రమ నుండి వెదజల్లే బూడిద వల్ల నీరు, పంటలు, పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఇప్పటికైనా పరిశ్రమపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళలకు సురక్షిత ప్రాంతంగా విశాఖ

విశాఖపట్నం దేశంలోని మహిళలకు అత్యంత సురక్షిత ప్రాంతంగా విశా ఖ నిలవ డంపై...సీపీ శంకబ్రత బాగ్చి హర్షం వ్యక్తం చేశారు. సీసీ కెమెరా లతో నిరంతర పర్యవేక్షణ, పెట్రోలిం గ్, డ్రోన్ కెమెరా వినియో గం వంటి అంశాలతో ఈ ర్యాంక్ సాధించి నట్లు తెలిపారు.మహిళ భద్రతకు నగరంలో అమలుచేస్తున్న కార్యక్ర మాలను వివరించారు. తాను సీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నగరవాసులతోపాటు మహిళలు, విద్యార్థినులు, సీని యర్ సిటిజన్లు ఎవరైనా పోలీస్ సహాయం కావాలంటే నేరుగా తనను సంప్రతించేందుకు వీలుగా పర్సనల్ నంబర్ను అందుబాటు లోకి ఉంచానన్నారు. ఎంతోమంది మహిళలు ఆత్మహత్యకు సిద్ధపడి తనకు ఫోన్చేస్తే వారిని సకాలంలో రక్షించగలిగామన్నారు. నగరంలో మహిళల భద్రత కోసం టూ వీలర్స్, ఫోర్ వీలర్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు. నగరానికి వచ్చే టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాని చెప్పా రు. తాము తీసుకుంటున్న చర్యల తోపాటు నగరవాసుల సహకారం తోనే విశాఖ నగరానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు దక్కిందన్నారు.

# ఆర్టీసీ బస్సు దగ్ధం పరిశీలించిన మంత్రి మండిపల్లి




విశాఖపట్నం విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధం ప్రమాద సమాచారం తెలు సుకున్న రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కూర్మన్నపాలెం నుంచి విజయ నగరం వెళ్తున్న బస్సులో ఆకస్మికం గా మంటలు చెలరేగి ఘటన చోటు చేసుకుంది.అప్రమత్తమైన డ్రైవర్, ప్రయాణికులకు ప్రమాదం తప్పిన ప్రమాదం.ఘటనా స్థలంలో అధికా రులు, పోలీసుల నుంచి పూర్తి వివరాలు సేకరించిన మంత్రి, ప్రమా దంపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశా రు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావుతో ఫోన్లో మాట్లాడి పరిస్థితి ని సమీక్షించారు.ఎటువంటి ఘటన లు పునరావృత్తం కాకుండా చూసు కోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## స్మశాన వాటికలో రిజర్వేషన్

కడప ట్రైన్స్, బస్సులు, ఇలా అనేక విషయాల్లో రిజర్వేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.. మనం ముందుగావాటిని రిజర్వేషన్ చేసుకుంటూ ఉంటాం. కానీ కడప రిమ్స్ సమీపంలోనే క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్స్ లో ... రిజర్వేషన్ బోర్డ్స్ నూతనముగావెలిశాయి. మరణానంతరం తమ వారికోసంఇలా ముందుగా రిజర్వ్ చేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఏది ఏమైనా ఈ వెరైటీ కాన్సెప్ట్ డిఫరెంట్ గా ఉందని పలువురు వాపోతున్నారు.

## ఫైర్ సర్వీస్ వెబ్ సైట్ ను ప్రారంభించిన మంత్రి అనిత

విశాఖపట్నం హోం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్ మెంట్ వెబ్ సైట్ ను హోం మంత్రి అనిత ప్రారంభించారు. ఆన్ లైన్ ఫైర్ ఎన్ఓసీ పోర్టల్ ను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రజలు ప్రొవిజినల్, ఆక్యుపెన్సీ, రెన్యువల్ ఎన్ఓసీల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఆన్ లైన్ ద్వారా తీసుకునే విధానం ప్రవేశపెట్టడం ఎంతో ఉపయోగకరమని అన్నారు.

## ఖిలా వరంగల్ తహశీల్దార్ ఇళ్లపై ఏసీబీ దాడులు
## ఏకకాలంలో హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో తనిఖీలు

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ తహశిల్దార్ బండి నాగేశ్వరరావు ఇళ్లపై ఏసీబీ దాడులు చేసింది. హన్మకొండలోని చైతన్యపురి, అయన స్వస్థలం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఇళ్లపై ఏకకాలంలో ఏసీబీ బృందాలు దాడులు నిర్వహించాయి. శుక్రవారం తెల్లవారుజామున సోదాలు ప్రారంభం అయ్యాయి. ఖిలా వరంగల్ తహశీల్దార్ కార్యాయలంలో సోదాలు సాయంత్రం వరకు కొనసాగాయి. దాడులో భాగంగా అక్కడి సిబ్బందిని ప్రశ్నించారు. పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. బండి నాగేశ్వరరావు ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా ఏళ్లనుంచి పనిచేస్తున్నారు. అయన పై ఏసీబీ దాడి జరగడం రెవెన్యూ శాఖలో కలకలం రేపింది. బండి నాగేశ్వరరావు ఇంతకుముందు హసన్ పర్తి, కాజీపేట తహశీల్దార్ గా పని చేసారు. దాడులకు సంబంధించి పూర్తి విరాలు తెలియాల్సి వుంది

## రుషికొండ పై పవన్ కళ్యాణ్



విశాఖపట్నం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శు క్రవారం రుషికొండ ప్యాలస్ ను పరిశీలించారు. అయన వెంట మంత్రి నాదేండ్ల మనోహర్ తదితరులున్నారు. పవన్ మాట్లాడుతూ రెండు బ్లాక్ లకి మాత్రమే 90 కోట్లు ఒకదానికి 70 కోట్లు ఒకదానికి ఖర్చు చేశారు. 7 బ్లాక్ లకి 4 మాత్రమే కట్టడం జరిగింది. 454 కోట్లతో 4 బ్లాక్ లు ఖర్చు చేశారు. గతంలో మమ్మల్ని రానివ్వలేదు... ఎన్నో అడ్డంకులు సృష్టించారు. గతంలో రిసార్ట్స్ ఉన్నప్పుడు సంవత్సరానికి 7 కోట్లు ఆదాయం ఉండేదని అన్నారు.

ప్రస్తుతం కేవలం కరెంట్ బిల్లు సంవత్సరానికి 15 లక్షలు అవుతుంది. మిగతా వాటికోసం ఇంకా మాట్లాడనవసరం లేదు. ఇప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగింది. లోపల పెచ్చులు ఉడిపోతున్నాయి కొన్ని చోట్ల లీకేజ్ అవుతుంది. ఆయన నివాసం ఉండడానికి కట్టారు. కానీ మనం దీనిని టూరిజం కింద ఎలా చేయాలన్నది ఆలోచిస్తున్నామని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ మినిస్టర్

తిరుమల శ్రీవారిని తెలంగాణ మంత్రి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు .ఈరోజు ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు .దర్శనం అనంతరం ఆలయ అధికారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేయగా పండితులు ఆశీర్వచనాలు అందజేశారు

# బీజేపీ, బీఆర్ఎస్... విలీనమేనా..

హైదరాబాద్, ఆగస్టు 29, బండి సంజయ్, కేటీఆర్ యాదృచ్ఛికంగానే కలిసి ఉండవచ్చు.. వరద బాధితులను కాపాడాలనే కృత నిశ్చయం వారిద్దరిలోనూ ఉండవచ్చు. అన్నింటికంటే ఎక్కువగా వరదల్లో ఈ బురద రాజకీయం ఎందుకంటూ ఇద్దరు ఒక మెట్టు దిగి ఉండవచ్చు. అంతమాత్రాన అది అక్కడితోనే ఆగిపోదు. ఇప్పుడు అసలే సోషల్ మీడియా కాలం.. చీమ చిట్టుకు మన్నా సరే రకరకాల ప్రచారాలు.. రకరకాల ఊహగానాలు తెరపైకి వస్తాయి. ఆ తర్వాత జరగాల్సిన పని జరిగిపోతూ ఉంటుంది. దానివల్ల సమాజానికి ఉపయోగం ఉంటుందా.. లేదా.. అనే విషయాలను పక్కన పెడితే జరగాల్సిన చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు తెలంగాణలో కూడా ఒక రకమైన చర్చ నడుస్తోంది.బండి సంజయ్, కేటీఆర్ పరస్పరం తారసపడ్డారు కాబట్టి.. ఇదేది యాదృచ్ఛికమైన కలయిక కాదు. వారిద్దరూ అనుకోని కలిశారు. వారిద్దరు మాత్రమే కాదు కమలం, కారు కూడా త్వరలో కలిసిపోతున్నాయి. 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఇదే జరుగుతుంది.. ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయి. అందువల్లే బిజెపి నాయకులు గులాబీ నాయకుల మీద.. గులాబీ నాయకులు బిజెపి నాయకుల మీద విమర్శలు చేయడం లేదని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి. ఇందులో ఎంతవరకు నిజం ఉందో తెలియదు గాని.. ఈ తరహా విశ్లేషణలకైతే అడ్డు అదుపు లేకుండా పోతోంది. వీటిని అటు బిజెపి నాయకులు గాని.. ఇటు గులాబీ పార్టీ నాయకులు గాని ఖండించడం లేదు.. దీంతో వీటి వ్యాప్తికి అడ్డుకట్ట పడడం లేదు.ఇటీవల జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత పలుమార్లు మీడియాతో మాట్లాడారు. కొన్ని ప్రైవేట్ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిగా మాట్లాడారు. ఇందులో కారు, కమలం దోస్తీకి సంబంధించిన చర్చ వచ్చింది. గతంలో తాను జైల్లో ఉన్నప్పుడు ఈ ప్రతిపాదన వచ్చిందని.. దానిని తను అడ్డుకున్నట్టు కవిత ప్రకటించారు. అయితే ఇప్పుడు కవితకు, కల్వకుంట్ల తారక రామారావుకు రాజకీయంగా విభేదాలు ఏర్పడ్డాయి. ఈ అన్నాచెల్లెళ్ల మధ్య అగాధం పూడ్చలేని స్థాయికి చేరుకుంది. దీంతో ఎవరి రాజకీయ భవిష్యత్తును వారు వెతుక్కుంటూ ప్రయాణం సాగిస్తున్నారు..జాతీయ రాజకీయాలను కాస్త పక్కన పెడితే.. తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల కాలంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అందులో ప్రధానంగా వినిపిస్తున్న చర్చ బిజెపి, కారు పార్టీ కలిసి పోతాయని.. గులాబీ బాస్ కుమార్తె మద్యం వ్యవహారంలో జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు కమలం, కారు దోస్తీ గురించి చర్చ జరిగిందట. ఒకానొక సందర్భంలో కారు పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు.. తన సోదరికి బెయిల్ ఇప్పిస్తే.. ఈ కేసు నుంచి తప్పిస్తే తన పార్టీని కమలంలో విలీనం చేస్తానని మాట కూడా ఇచ్చాడట. ఇదే విషయాన్ని ఇటీవల ఓ పార్లమెంట్ సభ్యుడు బయటపెట్టారు.. దానిని గులాబీ పార్టీ నాయకులు ఖండించినప్పటికీ.. అంతర్గతంగా జరిగింది అదే అని చర్చ మొదలైంది. అంతేకాదు ఇటీవల జాగృతి అధినేత్రి కూడా కారు, కమలం దోస్తీ గురించి మాట్లాడారు.. అయితే దానికి తాను ఒప్పుకోలేదని కుండ బద్దలు కొట్టారు.ఈ పరిణామాలు జరగబోయే విలీనానికి సూచికలని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వాటికి బలం చేకూర్చుతూ కేటీఆర్, బండి సంజయ్ గురువారం పరస్పరం తారసపడ్డారు. కుశల ప్రశ్నలు వేసుకున్నారు.. ఉప్పు నిప్పులాగా ఉండే వీరిద్దరూ పరస్పరం ఎదురు పడటం.. కుశల ప్రశ్నలు వేసుకోవడం ఒకరకంగా చూసేవారికి ఆనందాన్ని కలిగించింది.. అయితే ఈ కలయికను ఏదో యాదృచ్ఛికంగా జరిగింది అనుకోవద్దని.. దీని వెనక చాలానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. ఎందుకంటే తెలంగాణలో పాగా వేయాలని కమలం పార్టీ అనుకుంటున్నది. క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పార్టీకి అనుకున్నంత బలం లేదు. అలాంటప్పుడు కారుతో దోస్తీ కడితే తెలంగాణలో సంయుక్తంగా అధికారం దక్కించుకోవచ్చనేది కమలం పార్టీ ప్లాన్. అయితే ఇది వర్క్ అవుట్ అవుతుందా? లేదా? అనే ప్రశ్నలకు సమాధానం త్వరలోనే లభిస్తుంది. కమలంతో దోస్తీకి కేటీఆర్ కూడా సుముఖంగా ఉన్నారని ప్రచారం జరుగుతున్నది. ఇప్పుడు పార్టీలో పెతనం కూడా కేటీఆర్ దే కావడంతో.. అంతిమంగా ఆయన ఏం చెబితే అదే ఫైనల్ అవుతుందని తెలుస్తోంది. ఇప్పటికైతే ఇలానే సాగుతున్నాయి చర్చలు. భవిష్యత్ కాలంలో ఏ వైపు టర్న్ తీసుకుంటాయి.. ఎలా మారిపోతాయి అనేది చూడాల్సి ఉంది. నాడు కవిత తిరస్కరించింది కాబట్టి.. ఇప్పుడు కమలంతో దోస్తీని తాను నెరవేర్చబోతానని కేటీఆర్ భావిస్తున్నట్టు.. అందులో భాగంగానే కమలం పార్టీతో కలిసిపోతున్నట్టు కనిపిస్తోందని రాజకీయ విశ్లేషణలు సాగుతున్నాయి.. అయితే ఇందులో ఇంతవరకు నిజం ఉందో తెలియదు గానీ.. కవిత మాట్లాడిన మాటలకు కేటీఆర్ చేస్తున్న చేష్టలు వ్యతిరేకంగానే ఉన్నాయి. రోజులు గడిస్తే గాని ఇటువంటి విషయాలపై క్లారిటీ రాదు.. ఏది ఏమైనప్పటికీ రాజకీయాలలో శాశ్వతమైన మిత్రులు ఉండరు. అలాగే శాశ్వతమైన శత్రువులు కూడా ఉండరు. స్థూలంగా చెప్పాలంటే రాజకీయం అనేది ఒక వైకుంఠపాళీ లాంటిది. ఎవరి అవసరాలకు తగ్గట్టుగా వారు అడుగులు వేస్తుంటారు. ఆ అడుగులను వారు సుస్థిరం చేసుకుంటారు. దీనికోసం ఎంతకైనా తెగిస్తారు. ఎక్కడదాకయినా వెళ్తారు. ఇందులో బిజెపి ప్రథమం కాదు. భారత రాష్ట్ర సమితి చివరిది కాదు.

## పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి
## నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు పరచాలి
## జిల్లా ఎస్పీ సతీష్ కుమార్





గుంటూరు జిల్లా, పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జూలై ? 2025 నెలకు సంబంధించిన నేర సమీక్ష సమావేశం,నిర్వహించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఈ సమావేశంలో గుంటూరు జిల్లాలో నమోదైన వివిధ నేరాలపై సమగ్రంగా సమీక్ష జరిపారు. దర్యాప్తు, నేర నియంత్రణ చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

నాన్ బెయిలబుల్ వారంట్లు అమలు..

మాదక ద్రవ్యాల నేరాలు, మహిళలపై నేరాలు, శారీరక దాడులకు సంబంధించిన కేసుల్లో పెండింగులో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు.

మిస్సింగ్ కేసులు.

తప్పిపోయిన వారి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి, కుటుంబాలకు న్యాయం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రధాన నేరాలు..

హత్యలు, అత్యాచారాలు, ఆస్తి సంబంధిత నేరాల కేసుల్లో దర్యాప్తును ప్రాధాన్యంగా తీసుకొని, నిర్దేశిత గడువు లోపల పూర్తి చేసి, ఛార్జీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు.

కొత్త నేర చట్టాల అమలు. కొత్త నేర చట్టాల ప్రకారం నమోదు చేసిన/ప్రస్తావించిన కేసుల్లో 60 రోజులు, 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయడం తప్పనిసరి అని ఎస్పీ స్పష్టం చేశారు.

వైట్ కాలర్ ర్ నేరాలు

మోసం, అధికార దుర్వినియోగం వంటి తెలుపు కాలర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..

మాదక ద్రవ్యాల నేరాలు

గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కేసుల్లో పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై పిట్ ఎన్డీపిఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి.. ఈ కేసుల్లో పెండింగ్లో ఉన్న అరెస్టులను పూర్తి చేయాలి.

నిందితులపై నిరంతర నిఘా

పెట్టి, వారి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి అని తెలిపారు....

## శ్రీవారి సేవలో హీరోయిన్ ఐశ్వర్య రాజేష్

తిరుమల శ్రీవారిని ప్రముఖ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ దర్శించుకున్నారు కుటుంబ సమేతంగా ఈరోజు ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు .ఈ మేరకు ఆమెకు ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో తీర్థప్రసాదాలు అందజేశారు.. దర్శనం అనంతరం ఆలయం వెలుపల ఐశ్వర్య రాజేష్ ను చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు. ఆమెతో సెల్ఫీలు దిగారు..

# చంద్రబాబు విజనరీ లీడర్ షిప్ వల్లే రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమల రాక!

**శంషాబాద్ మాదిరిగానే భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందుతుంది**
**ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు సులభతరమైన విధానం**
**ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక... ఆ పరిశ్రమ పూర్తి బాధ్యత మాదే**
**ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సదస్సులో మంత్రి నారా లోకేష్**




విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ లీడర్ షిప్ వల్లే ఆర్సెలర్స్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.
విడిభాగాల నుంచి పోటీతత్వం వరకు భారతదేశ ఏరో స్పేస్ తయారీ, ఎంఆర్ఓ (Maintenance, Repair, and Operations) రంగాలను వేగవంతం చేయడం అనే అంశంపై భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (CII), సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యాన విశాఖ నోవా టెల్ హెూటల్ జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో పరిశ్రమ ప్రముఖులు, గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్ మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ (OEMs), ఎంఎస్ఎంఇలు, విద్యావేత్తలు, ఏరోస్పేస్, రక్షణరంగ ప్రముఖులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... చంద్రబాబు గారు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించినపుడు 5వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శలుచేశారు, ఈరోజు తెలంగా రాష్ట్ర జిఎస్ డిపిలో 11శాతం ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టు వల్లే ఆ రాష్ట్రానికి సమకూరుతోంది. ఇప్పుడు అదే విజనరీ నేతృత్వంలో మనకు భోగాపురం ఎయిర్ పోర్టు రాబోతోంది. దీనిద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధాని మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారు పనిచేస్తోంది, సుందరమైన విశాఖనగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. విజన్ -2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు సాధించాల్సి ఉంది. స్పష్టమైన విజన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.
రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మూడు ముఖ్యమైన అనుకూలతలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి విజనరీ లీడర్ షిప్, రెండోది అనుభవజ్ఞులైన యువ నాయకత్వం, మూడవది స్టార్టప్ రాష్ట్రం. చంద్రబాబుగారి విజన్, సమర్థ నాయకత్వంలో ఎపి పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది. ఎపి ఏరోస్పేస్, డిఫెన్స్ సలహాదారుగా సతీష్ రెడ్డి లాంటి ప్రముఖులు కీలకమైన సలహాలు అందిస్తుండగా, సాయికాంత్ వర్మ లాంటి యువ ఐఎఎస్ అధికారులు పెట్టుబడులను పర్యవేక్షిస్తున్నారు. భారతదేశ చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన రామ్మోహన్ నాయుడు లాంటి యువనాయకత్వం ఎపిలో ఉంది. అక్టోబర్ లో ఆర్సెలర్స్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆసియాలోనే అతిపెద్దదైన గూగుల్ డాటా సెంటర్ కు రాబోతోంది.
పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టును రెన్యూ సంస్థ రాయలసీమలో పనులు ప్రారంభించింది.
మీరు ఆంధ్రప్రదేశ్ తో ఒప్పందం చేసుకున్నాక అది మీ ప్రాజెక్ట్ కాదు, పూర్తి బాధ్యత మాది. ఎపిలో పెట్టుబడులు పెట్టే ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలకు సులభతరమైన అనుమతుల కోసం విధానపరమైన మార్పులు తెచ్చాం.
ప్రధాని నరేంద్ర మోడీజీ వికసిత్ భారత్, చంద్రబాబుగారి విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం %వి%180 బిలియన్ డాలర్లు ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాటికి %వి%2.4 ట్రిలియన్లకు చేర్చడమే మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ లో విమానయాన, రక్షణరంగాల్లో పెట్టుబడులకు ఇద్దరు నాయుడులు (చంద్రబాబునాయుడు, రామ్మోహన్ నాయుడు) వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ప్రపంచ ఓఇఎంలు, ఎంఎస్ఎంఇలు, స్టార్టప్ లు, విద్యావేత్తలు మాతో కలసి పనిచేయాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. ఏరోస్పేస్ భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ నేలపై నిర్మితమవుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెట్టి, కొత్త ఆవిష్కరణలు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సిఐఐ ఏపీ చైర్ పర్సన్ గన్నమని మురళీకృష్ణ, ఏపీ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఏపీ ఏరోస్పేస్ %డ% డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ సిఇఓ కరణ్ బీర్ సింగ్ కల్రా, సిఐఐ డిప్యూటీ డైరెక్టర్ సోనాల్ బెనర్జీ, సయాంట్ ఫౌండర్ చైర్మన్ బివియర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే మన భవిష్యత్, ఆస్తి, సంపద!

**సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు**
**భవిష్యత్ లో ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది**
**ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది**
**స్కూల్ ఎడ్యుకేషన్ అడ్వైజరీ కౌన్సిల్ కు మోహన్ రెడ్డి గారు ఛైర్మన్ గా ఉండాలని కోరుతున్నా**
**విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ను వర్చువల్ ప్రారంభించిన మంత్రి నారా లోకేష్**
**అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి**



విశాఖపట్నం: విద్యార్థులే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద అని.. భవిష్యత్ లో వచ్చే ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ ను సద్వినియోగం చేసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో ప్రముఖ ఐటీ సంస్థ సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో రూ.8 కోట్లు వెచ్చించి విశాఖ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్స్, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రోబో సాయంతో వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మిమ్మల్నందరినీ చూస్తుంటే నా స్కూల్ డేస్ గుర్తుకువస్తున్నాయి. నేను కూడా మీలా రౌడీని. మీలో ఎవరెవరు ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్, టీచర్, రాజకీయ నేతలు కావాలనుకుంటున్నారో చేతులు పైకి ఎత్తాలి. ఎంతమంది అంత్రపెన్యూర్స్ కావాలనుకుంటున్నారు? అంత్రపెన్యూర్ అంటే ఉద్యోగాలు కల్పించే వ్యక్తి. ఈ రోజు మనం ఇక్కడ సమావేశం అయ్యామంటే దానికి కారణం బీవీ మోహన్ రెడ్డి గారు. గురువు గారు నన్ను చిన్నప్పటి నుంచి చూశారు. నా అల్లరి పనులన్నీ చూశారు. 1991లో సైయెంట్ అనే కంపెనీకి ఆనాడు ఇన్ఫోటెక్ అని పేరుండేది. బీవీ మోహన్ రెడ్డి గారిని అందరూ ఇన్ఫోటెక్ మోహన్ రెడ్డి గారు అని పిలిచేవారు. 1991లో ఇప్పుడున్న సైయెంట్ కంపెనీని స్థాపించి ఈ రోజు 16వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న వ్యక్తి మోహన్ రెడ్డి గారు. కేవలం మన దేశంలోనే కాకుండా 22 దేశాల్లో సైయెంట్ కంపెనీని నడిపిస్తున్నారు. ఆయన కంపెనీ సీఎస్ఆర్ నిధుల నుంచి సుమారు రూ.8కోట్లు వెచ్చించి 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ను ఏర్పాటుచేసిన వ్యక్తి మోహన్ రెడ్డి గారు.

విద్యార్థులే మన భవిష్యత్.. భవిష్యత్ లో ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది

ఏఐ వల్ల మనకేంటి ఉపయోగం అని అందరూ అనుకోవచ్చు. ఇక్కడున్న విద్యార్థులే మన భవిష్యత్. గతంలో పారిశ్రామిక విప్లవం వల్ల అనేక మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఐటీ వల్ల దేశం, ప్రపంచంలో తెలుగువారికి మెరుగైన అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది. ఈ ఏఐ వల్ల మన రెగ్యులర్ పనులును టెక్నాలజీ సాయంతో చేయవచ్చు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన కరిక్యులమ్ లో మార్పులు రావాలి. మన ల్యాబ్స్ లో మార్పులు రావాలని ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. అందుకే పాఠ్యపుస్తకాల దగ్గర నుంచి పరీక్ష విధానం వరకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ఇండస్ట్రీ రెవల్యూషన్ లో ప్రింటింగ్ ప్రెస్ కీలకపాత్ర పోషించింది. ఎలక్ట్రిసిటీ, ఆటోమోటివ్, విమానాలు, వ్యాక్సిన్లు రావడం వంటి అనేక పరిణామాల వల్ల మనం ముందుకు వెళ్లే పరిస్థితి. అలాంటి టెక్నాలజీ ఏఐ ఈ రోజు మనకు చూపిస్తుంది.

ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది

ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది. ఏఐ టెక్నాలజీ వినియోగించి ఎలాంటి మార్పు తీసుకురావచ్చో మనం ఒక్కసారి ఆలోచించాలి. చంద్రంపాలెం స్కూల్ లో విద్యార్థులు ఏఐ వినియోగించి నీటిని మొక్కలకు ఏవిధంగా అందిచవచ్చో చూపించారు. సాంకేతిక పరిజ్ఞానం ఏవిధంగా మన జీవితాల్లో మార్పు తీసుకువస్తుందో వారు నాకు చెప్పడం జరిగింది. జీవితంలో అందరూ ఒక లక్ష్యం పెట్టుకోవాలి. అందుకోసం అహర్నిశలు కష్టపడాలి. కేంద్రంలో ప్రధాని మోదీ గారు, రాష్ట్రంలో చంద్రబాబు గారు అహర్నిశలు కష్టపడుతున్నారు కాబట్టే మనం ముందుకు వెళుతున్నాం. దేశం సరైన దారిలో నడుస్తోంది. లక్ష్యాన్ని సాధించకపోతే బాధపడకూడదు. ఓటమి మనలో కసి పెంచాలి. అనుకున్నది సాధించేవరకు విడిచిపెట్టకూడదు.

కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం

2019 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చవిచూశాను. ఓడిపోయిన రోజు నాలా బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి నాలో కసి పెరిగింది. ఐదేళ్లు అక్కడే కష్టపడి 91వేల మెజార్టీతో ఆ సీటును నేను గెలుచుకున్నా. మనలో కసి చాలా అవసరం. విద్యాశాఖ వద్దని కూడా నాకు చాలామంది చెప్పారు. కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం. విద్యాశాఖ తీసుకుని మార్పు తీసుకువస్తానని చెప్పా. నేను మంత్రి అయినప్పుడు విద్యాశాఖలో సరైన సమాచారం కూడా లేదు. ఎన్ని స్కూల్స్ ఉన్నాయో, ఏ టీచర్ ఏ స్కూల్ లో పాఠాలు చెబుతున్నారో, ఎంతమంది పిల్లలు ఏ స్కూల్ లో చదువుతున్నారు, ఎవరు చదువుతున్నారో కూడా తెలియదు. అక్కడి నుంచి మనం ప్రయాణం ప్రారంభించి ప్రభుత్వ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం.

ఉపాధ్యాయుల సహకారం వల్లే విద్యలో సంస్కరణలు తీసుకురాగలిగాం

ఉపాధ్యాయుల సహకారం వల్లే సంస్కరణలు తీసుకురాగలిగాం. ఇకపై కేవలం లెర్నింగ్ అవుట్ కమ్స్ పైనే మనం శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. మన పిల్లలే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద. నాన్ టీచింగ్ యాక్టివిటీస్ ను తగ్గించాలని ఇప్పటికే ఆదేశించాను. అసర్ నివేదిక గమనిస్తే.. దక్షిణ భారతదేశంలోనే లెర్నింగ్ అవుట్ కమ్స్ యావరేజ్ లో ఏపీ దిగువన ఉంది. మనం మార్పులు తీసుకురావాల్సిన అవసరం చాలా ఉంది. అందుకే ఉపాధ్యాయులపైన పవిత్రబాధ్యత ఉంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత డీఎస్సీ నిర్వహించాం. సెప్టెంబర్ నాటికి వారందరూ విధుల్లోకి వస్తారు. మెగా పీటీఎం కూడా నిర్వహించాం. డిసెంబర్ లో రెండో పీటీఎం కూడా నిర్వహిస్తాం. పిల్లలకు ఇచ్చే పుస్తకాల్లో ఎక్కడా రాజకీయ నేతలు ఫోటోలు లేవు. పాఠశాల అనేది పవిత్రమైన ప్రాంగణం. పాఠశాలలు రాజకీయాలకు దూరంగా ఉండాలనేది మా లక్ష్యం.

మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం

విద్యా వ్యవస్థలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రండి.. కలవండి.. మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం. మెరుగైన విద్యావ్యవస్థను రూపొందించుకుందాం. పిల్లలందరూ బాగా చదవాలి. ప్రపంచమే మీది. వేరే స్టోరీలు అవసరం లేదు. మోహన్ రెడ్డి గారే అనేక మందికి స్ఫూర్తి. అనుకున్నది సాధించే సత్తా మనందరిలో ఉంది. భవిష్యత్ లో సైంటిస్ట్ గా, ఒక డాక్టర్, ఐఏఎస్ అధికారిగా, ఐపీఎస్, కొంతమందైనా రాజకీయ నాయకులుగా ఎదగాలని కోరుకుంటున్నా. మిగతావారు మోహన్ రెడ్డి గారిలా అంత్రపెన్యూర్స్ లా మారి దేశానికి మెరుగైన సేవ చేయాలి. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లో రావాలని కోరుకుంటున్నా. సమాజంలో ఏ మార్పు అయితే మీరు ఆశిస్తున్నారో ఆ మార్పు సాధించేందుకు అహర్నిశలు కష్టపడేందుకు రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నాను.

పాఠశాల విద్య బలోపేతం కోసం అడ్వైజరీ కౌన్సిల్ కు మోహన్ రెడ్డి గారు ఛైర్మన్ గా ఉండాలని కోరుతున్నా

తల్లిదండ్రులు గర్వపడే విధంగా విద్యార్థులు రాణించాలి. ఉపాధ్యాయులను మర్చిపోవద్దు. వారు క్రమశిక్షణ నేర్పించడం వల్లే నేను విద్యాశాఖ మంత్రిగా మీ ముందు ఉన్నా. ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఏవిధంగా బలోపేతం చేయాలి, లెర్నింగ్ అవుట్ కమ్స్ ను ఎలా తీసుకురావాలనేది గురువు గారు మోహన్ రెడ్డి గారితో నేను చర్చించాను. మీరు అనుమతిస్తే పాఠశాల విద్య బలోపేతం కోసం అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటుచేస్తే మోహన్ రెడ్డి గారు ఛైర్మన్ గా ఉండాలని కోరుతున్నా. ఉమ్మడి రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్ లో అనేక పాఠశాలలను సైయెంట్ కంపెనీ ద్వారా దత్తత తీసుకుని మెరుగైన ఫలితాలు రాబట్టారు. 60శాతం టాపర్లు ఆ పాఠశాలల నుంచి వస్తున్నారు. మీ నాయకత్వంలో పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మనం ఈ రోజు ప్రశాంతంగా ఉంటున్నామంటే దానికి సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికులే కారణం. మన రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందారు. దేశం మొత్తం మురళీ నాయక్ వెంట ఉంది. సైనికులు ఎక్కడ కనిపించినా వారికి సెల్యూట్ చేయాలి. జై హింద్..వందే మాతరం అంటూ నినదించారు. అనంతరం విద్యార్థుల మధ్య సెల్ఫీలు దిగారు.

రాబోయే రోజుల్లో ఏఐ వినియోగం పెరుగుతుంది

అంతకుముందు సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ లో ఏఐ వినియోగం పెరుగుతుంది. విద్యార్థులకు ఇప్పటి నుంచే నేర్పిస్తే భవిష్యత్ లో బాగా రాణిస్తారు. అందుకే ఏఐ ల్యాబ్స్ ను పాఠశాలల్లో ఏర్పాటుచేస్తున్నాం. ఈ రోజు చాలా సంతోషంగా ఉంది. మంత్రి నారా లోకేష్ తో సమయం పంచుకునే అవకాశం లభించింది. చంద్రబాబునాయుడు గారి కుటుంబంతో నాకు 25 ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. లోకేష్ ఎంత చక్కగా పెరిగాడో అనే ఆనందం ఉందన్నారు.

అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి

అంతకుముందు విశాఖ చంద్రపాలెం జడ్పీ హైస్కూల్ లో సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ టూల్స్ తో విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఐ రోబోటిక్స్, స్టెమ్ రోబో, టింకర్ ఆర్బిట్స్, బేసిక్ బ్రెడ్ బోర్డ్ కిట్, ఏఐ ఎక్స్ ప్లోరర్ కిట్ లను పరిశీలించారు. వీటితో పాటు ప్రాజెక్ట్ కిట్, మెకాట్రాన్ కార్, స్మార్ట్ ఫార్మింగ్, రోబోటిక్ ఆర్మ్, డిజిటల్ డైస్ ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు అరుణశ్రీ, భాగ్యలక్ష్మిలు రూపొందించిన స్మార్ట్ ఫార్మింగ్ ప్రాజెక్టును పరిశీలించి సదరు విద్యార్థులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్ రెడ్డితో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, వేపాడ చిరంజీవిరావు, ఇతర ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన చంద్రబాబు కృషి.... 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి కృష్ణమ్మ

**నియోజకవర్గాలను తాకుతూ....! రిజర్వాయర్లను నింపుతూ శ్రీశైలం నుంచి నదీ జలాలు**
**రాయలసీమను కోనసీమ చేసేలా రికార్డు టైంలో హంద్రీ-నీవా విస్తరణ పనులు**
**శనివారం కుప్పం నియోజకవర్గంలో కృష్ణమ్మకు జల హారతి ఇవ్వనున్న సిఎం చంద్రబాబు**

అమరావతి, ఆగస్టు 29: రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు నాడు ఎన్టీఆర్ వివిధ ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే...ఆయన కలను చంద్రబాబు సాకారం చేస్తున్నారు. సీమ పల్లెల్లోకి నీళ్లు పారించారు. సీమకు పూర్తి స్థాయిలో కృష్ణా జలాలు అనేవి ఇన్నేళ్లూ కల.. కానీ ఇప్పుడు అది నిజం. ఈ కలను చంద్రబాబు నిజం చేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనేది మొదటి నుంచి తెలుగు దేశం పార్టీ సంకల్పం. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే...వాటిని ముందుకు తీసుకువెళ్లి ఆ కలను నిజం చేసింది చంద్రబాబు నాయుడు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని ఇరిగేషన్ కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఈ క్రమంలో హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ రోజు బీడు భూముల్లో నీళ్లు పారేలా చేశారు. ఇదంతా రాత్రికి రాత్రి ఇది జరగలేదు. 2014 నుంచి నేటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల నేడు హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు భూములకు చేరాయి.

హెచ్ఎన్ఎస్ఎస్ కు నాడు అత్యంత ప్రాధాన్యం

హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు ఖర్చు పెట్టి చంద్రబాబు ప్రాజెక్టును పరుగులు పెట్టించారు. 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు గ్రహణం పట్టించింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సీజన్‌లో ఎలాగైనా నీళ్లు ఇవ్వాలని లక్ష్యంతో పనుల్లో వేగం పెంచారు. రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు.

సాగు బాగుంటేనే... రాష్ట్రం బాగుంటుంది

సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ చెబుతారు. చెప్పడమే కాదు.. దాన్ని చేసి చూపించాలన్న సంకల్పంతోనే రికార్డు స్థాయిలో చేపట్టిన హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది.

చిత్తూరు సస్యశ్యామలం

హంద్రీనీవా ఆయకట్టులో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. చిత్తూరు జిల్లాలో సాగు అంతా బోర్లపైనే ఆధారపడి ఉంది. 565 కి.మీ. మేర ఉన్న పుంగనూరు, నీవా, తంబళ్లపల్లి, కుప్పం, చింతపర్తి, ఎల్లుట్ల, వాయల్పాడు, సదుం బ్రాంచ్ కాలువలతో 1,86,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది.

పరమ సముద్రానికి కృష్ణా జలాలు

గత నెల 17వ తేదీన కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సిఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వనున్నారు. తరలి వచ్చిన కృష్ణమ్మ కుప్పం నియోజకవర్గంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. జల హారతి కార్యక్రమం కోసం కుప్పం వెళుతున్న సిఎం వారి సంతోషాన్ని పంచుకోనున్నారు.

కుప్పం బ్రాంచ్ కెనాల్

215 క్యూసెక్కుల సామర్థ్యంతో 123 కి.మీ. పొడవున కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మించారు. రూ.197 కోట్లతో కాలువ లైనింగ్ పనులు పూర్తి చేశారు. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 8 మండలాల్లో ఈ కాలువ వెళ్తుంది. ఈ కాలువ ద్వారా 4 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వడమే కాకుండా...110 చెరువులు నింపడం ద్వారా 6,300 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టిఎంసిల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువుల అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది. ఈ ప్రాంత రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరగనున్నాయి.

# తెలంగాణ క్రీడా కార్యక్రమాలు దేశానికి ఆదర్శం

**ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం లి**

**స్వర్గీయ ధ్యాన్ చంద్ కు ఘనమైన నివాళి**

**ధ్యాన్ చంద్**

**జీవితము క్రీడా రంగానికి స్ఫూర్తిలి**

**క్రీడా దినోత్సవం సందర్భంగా పలువురికి నగదు పురస్కారాలు**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** భారత క్రీడలకు చిరస్థాయిగా ప్రేరణ నిచ్చిన మహానుభావుడు ధ్యాన్ చంద్ స్ఫూర్తితో క్రీడా సమాజం ముందుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

శుక్రవారంనాడు గచ్చిబౌలి స్టేడియంలో జరిగినజాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన అద్భుతమైన క్రీడా ప్రతిభతో వరుసగా మూడు ఒలంపిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన ధ్యాన్ చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి క్రీడాకారుడు ఒలంపిక్స్ మెడల్స్ లక్ష్యంగా ముందుకెళ్లాలని ఆయన అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్న ప్రోత్సాహాన్ని అందుకొని

తెలంగాణలో ఒలంపిక్స్ క్రీడలు నిర్వహించడమే కాదు ఒలంపిక్స్ పతాకలు సాధించడంలో కూడా తెలంగాణ క్రీడాకారులు ముందుండాలని మంత్రి అన్నారు.

నూతన క్రీడా విధానం ఇస్తున్న ప్రోత్సాహంతో క్రీడాకారులు తమ ప్రతిభను చాటి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని ఆయన కోరారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజులపాటు,అత్యంత ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించి

క్రీడా స్ఫూర్తిని చాటుతున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయని అన్నారు.

ఒక ఏడాది కాలంలోనే అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహించి క్రీడా విధానం ప్రకటించి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ను క్రీడా ప్రముఖులు ప్రశంసిస్తున్నారని ఆయన తెలిపారు.మరిన్ని క్రీడా కార్యక్రమాలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ క్రీడాల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, మాట్లాడుతూ, ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే వినూత్నమైన విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, హైదరాబాద్ నగరంలోనే కాకుండా అన్ని జిల్లా కేంద్రాల్లో క్రీడా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.

నగదు పురస్కారాలు అందజేత

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఇటీవల వివిధ క్రీడాంశాల్లో పత కాలు సాధించిన క్రీడాకారులకు నగదు పురస్కారాలతో సన్మానం చేశారు.

41 మంది క్రీడాకారులకు ఒక కోటి 29 లక్షల వరకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు

వరల్డ్ ఆర్చరీ అండర్- 21 బంగారు పతకం సాధించిన చికితా తానిపర్తి కి ఐదు లక్షల నగదు పురస్కారాన్ని,



పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని శృతికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని షూటింగ్ క్రీడాకారిని ఇషా సింగ్ కు నాలుగు లక్షల నగదు పురస్కారాన్ని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని తుడి శ్రీ చందనకు 5 లక్షల నగదు పురస్కారాన్ని ఇండియన్ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కు 5 లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని,

జూలై 20 25 సౌత్ కొరియా జీ చైన్ లో జరిగిన 20వ ఆసియన్ రోలర్ స్కేటింగ్ సీనియర్ ఛాంపియన్ షిప్ లో పత కాలు సాధించిన తేజేష్, కాంతి శ్రీ, శ్రియా మురళి,ఎండూరు ఆకాంక్ష, చలంచర్ల జోహిత్, జియా జయేష్ పటేల్, రక్షిత్ మురళి ఎండూరు సంచిత చౌదరి, ప్రతీక్ లకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు.

జూనియర్ ఓల్డ్ కెన్యాలో జరిగిన జూనియర్ వరల్డ్ రోల్ బాల్ పోటీలో నెగ్గిన ఎం శ్రీశాంకు 5 లక్షల రూపాయలు

రూరల్ స్కేటింగ్ లో మాకన్ సౌరవ్ సింగ్, ఆర్ కావ్య శ్రీలకు నాలుగు లక్షల రూపాయల చొప్పున నగదు పురస్కారాలను మోక్షిత్ రామ్ రెడ్డికి 2 లక్ష రూపాయల నగదు, పురస్కారాన్ని, ఉమెన్స్ సాఫ్ట్ బాల్ ఆసియా కప్ లో పాల్గొన్న ప్రవల్లికకు రెండు లక్షల రూపాయలు, రోలర్ స్కేటింగ్ క్రీడాకారిని నయన శ్రీ కి 75 వేల పురస్కారం

షూటింగ్ క్రీడాకారుడు లీలా ప్రసాద్ రాజుకు 75 వేల రూపాయల నగదు పురస్కారం

షూటింగ్ క్రీడాకారిని కర్ణికకు 50 వేల నగదు పురస్కారం

చెస్ క్రీడాకారులు శివంశికకు 50 వేల నగదు పురస్కారం, అంద చెస్ క్రీడాకారుడు ఆకాశకు 75 వేల నగదు పురస్కారం అందజేశారు.

పారా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు

ఈ జాతీయ క్రీడల్లో పారా క్రీడాకారులకు కూడా పెద్ద ఎత్తున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

పారా టైక్వాండో క్రీడాకారుడు గౌతమ్ యాదవ్ కు 5 లక్షల నగదు పురస్కారాన్ని పారాత్రోబాల్ క్రీడాకారిని భాగ్యకు రెండు లక్షల నగదు పురస్కారాన్ని

పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి విజయ దీపికకు 75 వేల నగదు పురస్కారాన్ని, పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారుని కి 50 వేల నగదు పురస్కారాన్ని, పారా టైక్వాండో క్రీడాకారుడు కే శివకు నాలుగు లక్షల నగదు పురస్కారాన్ని పారా అథ్లెటిక్స్ క్రీడాకారిణి లోకేశ్వరికి మూడు లక్షల నగదు పురస్కారాన్ని పారా టైక్వాండో క్రీడాకారిణి కృష్ణవేణికి 3 లక్షల నగదు పురస్కారాన్ని, టైక్వాండో క్రీడాకారుడు ఎం లింగప్పకు 25 వేల నగదు పురస్కారాన్ని, పారా కరాటే క్రీడాకారుడు సాయి ప్రభాత్ కు 75 వేల నగదు పురస్కారాన్ని మంత్రి చేతుల మీదుగా అందజేశారు



గురు వందనం ప్రారంభం

క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న కోచులకు ఆపదలో ఆపన్న హస్తం అందించాలన్న ఉద్దేశంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన గురు వందనం బీమా పథకాన్ని మంత్రి ప్రారంభించారు.

అదేవిధంగా ఇటీవల వివిధ పథకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దిన పలువురు కోచులను ఈ సందర్భంగా సన్మానించారు.

పి రామకృష్ణ కయా కింగ్ కానోయింగ్ కోచ్,ఎం ప్రవీణ్ కుమార్ పవర్ లిఫ్టింగ్ కోచ్

నితేష్వరి దేవి కోచ్, రవికుమార్ హ్యాండ్ బాల్ కోచ్,ఖదీర్ రోలర్ ఐస్ కేటింగ్ కోచ్, ఎం శ్రీనివాస్ అథ్లెటిక్ కోచ్, స్కేటింగ్ కోచ్ అర్జున అవార్డు గ్రహీత

అనుప్ కుమార్ యామ లను ఈ సందర్భంగా సన్మానించారు.

అదేవిధంగా స్పోర్ట్స్ అథారిటీ అధికారులను సిబ్బంది పలువురుని ఈ సందర్భంగా సన్మానించారు.

వివిధ క్రీడా కార్యక్రమాల్లో స్పోర్ట్స్ అథారిటీ సమన్వయం ఆకారం అందజేసిన ఫ్యూచర్ ఒలంపియన్స్ సంస్థకు హైదరాబాద్ రన్నర్స్ కు సెలబ్రేషన్ మేకర్స్ సంస్థ ప్రతినిధులను క్రీడా శాఖ మంత్రి అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోని బాలాదేవి

తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి,కోశాధికారి సతీష్ గౌడ్

వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు

స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు కోచులు సిబ్బంది

క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహుని జన్మ నక్షత్రం "స్వాతి" పూజలు

## యాదగిరీశా...మము బ్రోవుమయ్యా

## నృసింహ నామస్మరణతో మార్మోగిన గిరిప్రదక్షిణ



**యాదగిరిగుట్ట, ఆగస్టు 29 (ప్రజాబలం న్యూస్ ):** తెలంగాణ ప్రజల ఇలవేల్పు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా శుక్రవారం నృసింహుని నామస్మరణతో, భజనలతో ,కీర్తనలతో యాదగిరి కొండ మార్మోగింది. ఉదయం తెల్లవారుజామున వేలాది మంది భక్తులు తండోపతండాలుగా గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. తొలుత వైకుంఠ ద్వారం వద్ద శ్రీ స్వామివారి పాదాల వద్ద పూజలు చేసి.. ఆ తర్వాత కొండ చుట్టూ ఎంతో భక్తి భావంతో గిరి ప్రదక్షణ కొనసాగించారు. ఆ తర్వాత కొండపైకి వెళ్లి ఈ స్వామి వారిని దర్శించుకున్నారు. స్థానిక భక్తులే కాదు రాష్ట్ర నలుమూలల నుండి ప్రత్యేకంగా వచ్చి గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శుక్రవారం యాదగిరి కొండ ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు పులకించిపోయారు. గిరిప్రదక్షణలో పాల్గొంటే దోషాలు తొలగుతాయని, కోరిన కోర్కెలు తీరుతాయని, శ్రీ స్వామివారి చల్లని చూపు తమ కుటుంబ సభ్యులపై ఉంటుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

ఆలయంలో శత ఘటాభిషేకం

శ్రీ స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా శతఘటాభిషేకం నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ప్రత్యేకంగా విచ్చేసి గిరిప్రదక్షిణలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకొని భక్తులు తరించారు .శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా గిరిప్రదక్షిణ చేయడం ...శ్రీ స్వామివారిని దర్శించుకొని పూజలు చేయడం భక్తి...ముక్తి దాయకమని రాష్ట్ర ఐవిఎఫ్ తెలంగాణ ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు . ఆయనతోపాటు వారి భక్తబృందం, అయ్యప్ప గురుస్వాములు,పెండెం శ్రీనివాస్, పెద్దగాని శ్రీనివాస్ గౌడ్, వల్లకాటి సురేష్, గోవర్ధన్,కృష్ణ గౌడ్ ,శ్రీరామ్ మూర్తి, నర్సింహా,అంజయ్య, లావణ్య,లెంకల పల్లి శ్రీనివాస్,బిక్షపతి గౌడ్,శ్రీకాంత్, మల్లారెడ్డి, సత్తిరెడ్డి తోపాటు వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని తరించారు.

# నేడు వినియోగదారులకు అవగాహన సదస్సు: దిడ్డి ప్రవీణ్ కుమార్

పాలమూరు, ఆగస్టు 29 వినియోగదారుల హక్కులు, రక్షణపై శనివారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో గల టీఎన్జీవోస్ సమావేశ మందిరంలో అవగాహన సదస్సును నిర్వహించనున్నారు.నేనుసైతం స్వచ్ఛంద సంస్థ దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు

జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, మహబూబ్ నగర్, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ, హైదరాబాద్ కు చెందిన ఇక్ఫై న్యాయ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ అవగాహన సదస్సు ముఖ్యఅతిథిగా జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ మహబూబ్ నగర్ అధ్యక్షులు గౌరవ ఎం. అనురాధ, గౌరవ అతిథిగా సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ హాజరుకానున్నారు. శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ సదస్సు కొనసాగుతుందని, జిల్లాలోని వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలి

# జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్, ఆగస్టు 29ప్రజాబలం ప్రతినిధి:**:రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

శుక్రవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వత తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 వరకు సరిచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 30న ఆయా మండలాల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని అన్నారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు . జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని, ఇందులో 343672 మంది పురుషులు, 354790 మంది మహిళలు, 16 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నకిలీ ధ్రువపత్రాలు పొందడానికి సహకరించిన వారు అరెస్టు

ఆదిలాబాద్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన జతిన్ సింగ్ అనే యువకుడికి కేంద్ర ప్రభుత్వ పారా మిలటరీ ఉద్యోగానికి నకిలీ ఆధార్ కార్డును తీసి స్థానిక నివాస ధృవీకరణ పత్రం తీయుటకు సహకరించిన ఇంద్రవెల్లి మండల కేంద్రానికి చెందిన గేడాం భరత్, ఆచార్య దత్త లను ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపించినట్టు ఉట్నూర్ సీఐ మడావి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను పత్రిక ప్రకట ద్వారా వెల్లడించారు. రాజస్థాన్ కు చెందిన భరత్ సింగ్, జతిన్ సింగ్ కు కేంద్ర ప్యారా మిలిటరీ లో ఉద్యోగం కోసం, ఇంద్రవెల్లిలో నివసిస్తున్నట్లు నివాస్ ధ్రువపత్రం పొందడానికి ఇంద్రవెల్లి మండల కేంద్రంలో కొబ్బయి గూడ కు చెందిన భారత్ ను కలిశారు. గేడం భారత్ డబ్బులకు ఆశ పడి వారితో ఒప్పందం కుదిరించుకొని వారి వద్ద 15000 వేల రూపాయలు తీసుకొని జతిన్ సింగ్ ఆధార్ కార్డు పై ఉన్న రాజ్యస్థాన్ అడ్రస్ కు బదులుగా కొబ్బయి గూడ లోని ఇంటి నెంబర్ 1-42 ఇంద్రవెల్లి అడ్రస్ అని మార్పు చేశారు. దాని ద్వారా జతిన్ సింగ్ ఇంద్రవెల్లి ఎం ఆర్ ఓ కార్యాలయం నుండి నివాస ధృవీకరణ పత్రాన్ని పొందాడని సీఐ తెలిపారు. ఈ విషయం గురించి స్థానిక నివాసి ఆచారే దత్త కు తెలిసిపోవడంతో ఆయన గెడాం భరత్ వద్ద వెల్లి నీవు తీసిన నివాస సర్టిఫికెట్ నాకు తెలుసునని, ఆయనకు బ్లాక్ మెయిల్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ విషయం బయటకు పెడుతానని అతనికి బెదిరించాడు. నకిలీ సర్టిఫికెట్ వ్యవహారం బయటకు పెట్టకుండా ఉండేందుకు తనకు పది వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. గేడాం భరత్ ఈ విషయం గురించి రాజస్థాన్ కు చెందిన భరత్ సింగ్ కు తెలిపారు. ఈ విషయం బయట పడకుండా ఉండాలంటే తనకు కూడా డబ్బులు ఇప్పించాలని అడగగా జతిన్ సింగ్ భరత్ సింగ్ ద్వారా ఆచార్య దత్త కు 10000 రూపాయలు ఇప్పించినట్లు సిఐ తెలిపారు. అలాగే ఎవరైనా ప్రభుత్వం అధికారులు జతిన్ సింగ్ గురించి విచారణకు వస్తే అతను తెలుసు అని ఆచార్య దత్త వారికి సాయం చేస్తా అని చెప్పాడు. ఎవరైనా ప్రభుత్వం అధికారులు జతిన్ సింగ్ గురించి విచారణకు వస్తే, అతను తనకు తెలుసు అని ఆచార్య దత్త వారికి సాయం చేస్తా అని చెప్పినట్లు సిఐ అన్నారు. రాజస్థాన్ కు చెందిన జతిన్ సింగ్, భరత్ సింగ్ లకు నకిలీ స్థానికంగా ఉంటున్నట్లు ఆధార్ కార్డు మరియు నివాస ధ్రువపత్రం పొందడానికి సహకరించిన గేడాం భరత్, ఆచార్య దత్త పై పై కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు తరలించినట్లు సిఐ మడావి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కేసులో మరో లోతుగా విచారణ జరిపితే రెవిన్యూ శాఖలో వారికి సర్టిఫికెట్లు పొందడానికి సహకరించిన సూత్రధారులు ఎవరో అనేది బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న, పోలీస్ సిబ్బంది లు ఉన్నారు.

# రాజన్న ఆలయంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులలో భాగంగా శుక్రవారం రోజు ఆలయ ఈవో రాధాబాయి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై పర్యవేక్షణ చేపట్టారు. ఓపెన్ స్లాబ్, కళ్యాణ కట్ట, ప్రధాన ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ రాజేష్, డి ఈ లు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏ ఈ ఓ జి. శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, , వెల్తి సంతోష్, ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ పాల్గొన్నారు.



అలాగే ఆలయ అర్చకులు, వేద పండితులు, ఇన్చార్జి స్థానాచారి నమలికొండ ఉమేష్ శర్మ, ప్రధాన అర్చకులు ఈశ్వర్ గారి సురేష్, చంద్రగిరి శరత్ కుమార్, తమ్మల వెంకన్న తదితరులు హాజరయ్యారు.

భద్రత నిర్వహణ కోసం ఎస్పీఎఫ్ ఎస్ ఐ. మహేందర్ మరియు ఆలయ ఉద్యోగులు సైతం పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా భక్తులకు మరింత సౌకర్యం కలిగించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# రెవెన్యూ సదస్సులలో మరియు భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలన

## జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 29:** శుక్రవారం ఘట్కేసర్ మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో మరియు భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి వాటి సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లకు ఆదేశించారు. ఘట్కేసర్ మండలం పరిధిలో పరిష్కారం కాని దరఖాస్తులను వెంటనే ప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరత్రా సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎంఆర్ఓ ను అదనపు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల గురించి ఆరా తీస్తూ, సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి ధృవీకరణలు జారీ చేయాలన్నారు.డఅనంతరం ఘట్కేసర్ మున్సిపల్ కమీషనర్ రాజేష్ తో కలిసి ఏదులాబాదు చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారలకు అవసరమైన సలహాలు, సూచనలు అదనపు కలెక్టర్ అందించారు.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దార్రజని, డిటిరాజేందర్, సీనియర్ అసిస్టెంట్ఆదిత్య, సర్వేయర్ రూపా, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 29** జమ్మికుంట పట్టణ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, హుజురాబాద్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ జి కలిసి గణేష్ నవరాత్రి ఉత్సవాల లో భాగంగా గణేష్ నిమర్జనం చేయు నాయిని చెరువు యొక్క పరిసర ప్రాంతాలను పరిశీలించడానికి, నిమజ్జనం రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పోలీస్ సిబ్బంది బందోబస్తుల గురించి బ్యారిగెట్ల ఏర్పాట్ల గురించి నాయిని చెరువును సందర్శించి పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులతోపాటు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ , మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు



ఆదిలాబాద్ ఉట్నూర్ మండలం ఎంకా గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఇప్పరీ ప్రహ్లాద్, శకుంతల పొలం పనుల నిమిత్తం వెళ్ళగా, భారీ వర్షాల కారణంగా వాగు ప్రవాహానికి ఇంటికి తిరిగి రావడానికి అంతరాయం కలిగింది. దీంతో ఉట్నూర్ ఎస్సై ప్రవీణ్, ఏఎస్ఐ రామయ్య, కానిస్టేబుల్ అశోక్ రమేష్ జ్ఞానేశ్వర్లు జిల్లా ఫైర్ అధికారుల సహకారంతో సంయుక్తంగా వారిని కాపాడి ఒడ్డుకు చేర్చడం జరిగింది. నిన్న ఉట్నూరు మండలం నందు భారీ వర్షాలతో సతమతమవుతున్న సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండటంతో వారిని సురక్షితంగా కాపాడి ఇంటికి చేర్చడం జరిగింది. నిన్న మధ్యాహ్నం మూడు గంటల సమయంలో భార్యాభర్తలను కాపాడడంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి

## పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 :** ప్రజల సంక్షేమానికి ప్రజా పాలన ద్వారా కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో వరద నీటి పరిస్థితి, మాతా శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 7 లక్షల నుండి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరదల కారణంగా ప్రతి సంవత్సరం మాత శిశు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిసారి వారి సంక్షేమం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించడం బాధాకరమని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి అయిన తర్వాత మాతా శిశు ఆసుపత్రిని తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నుండి తరలిస్తున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా ఎయిర్ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో అవసరమైన నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ నుండి 5.50 లక్షల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటితో పాటు జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 179 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో 30 కోట్ల రూపాయల వరకు పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందని, డిసెంబర్ 31వ తేదీన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పిడుగుపాటుకు గురై వైద్య సేవలు పొందుతున్న కోటపల్లి మండలానికి చెందిన రాజమల్లును పరామర్శించి బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గడ్డం వెంకటస్వామి(కాకా)ట్రస్ట్ తరపున ఆసుపత్రికి కుర్చీలను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్, వేలాల గ్రామాలలో వరద నీటి కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. భారీ వర్షాలతో వరద నీటి కారణంగా నీట మునిగిన పంటల వివరాలు, సంబంధిత రైతుల వివరాలతో పూర్తి స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. నివేదికలో అర్హులైన రైతుల వివరాలు మాత్రమే ఉండాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో యూరియా, ఇతర ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, కార్యచరణ ప్రకారం అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు. వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో క్రీడా దినోత్సవం

## పదవి విరమణ చేసిన జిల్లా క్రీడా అధికారి గోపాల్ రావు







**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 29:** మన విధి నిర్వహణలో మనం చేయగలిగినంత మంచి, సహాయం ప్రజలకు చేయాలని అందులో భాగంగానే జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు తన పదవి విరమణరోజు కూడా తన వంతుగా సైక్లింగ్ లో బాలికలు రాణించాలనే సదుద్దేశ్యంతో వారికి సైకిళ్లు ఇప్పించాలని ఫైల్ పెట్టి అనుమతి పొందినారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమావేశ మందిరంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డిలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు ను శాలువ, పూల బొకెతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు 35 సంవత్సరాల సుదీరా ప్రయాణం చేసి తన కేరీర్ ను విజయవంతం చేసుకొని మిగిలిన ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు దాదాపు 14 జిల్లాలలో తన సేవలను అందించారన్నారు. ప్రతి ఉద్యోగి తన సర్వీసు కాలంలో తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరితో గౌరవంగా మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కించేందుకు తనవంతు సహాకారాన్ని అందించాలన్నారు. మనం వెనక్కి తిరిగి చూసుకుంటే మనం సంపాదించుకున్న పేరు, మంచితనం కనపడాలని కలెక్టర్ అన్నారు. పదవి విరమణ అనంతరం గోపాల్ రావు తన కుటుంబానికి, తన వ్యక్తిగతంగా సమయం కేటాయించి ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కలెక్టర్ కోరుకున్నారు. ముందుగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ హాకీ లెజెండ్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఫోటొకు జిల్లా కలెక్టర్ పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా మైనారిటి అధికారి కాంతమ్మ, డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరీ, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎఓరాంమోహన్, ఎల్డిఎం శివప్రసాద్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక హతవిధి !
# మురికి నీటిలో నిమజ్జనమా ?






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 29 ఆగస్టు 2025**మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని దాదాపు అన్ని రహదారులు గుంతల మయంగా మారడం వినాయక చవితి సందర్భంగా మరమ్మత్తులు చేపట్టడం అవి కాస్తా ఈ మధ్య కురిసిన వర్షాలకు దెబ్బతినడం మునిసిపల్ అధికారుల పర్యవేక్షణ ఫలితం కాగా, అధికారుల నిర్లక్ష ధోరణికి పరాకాష్టగా, ప్రజా సొమ్ము దుర్వినియోగం పరచడమేనని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ జేశారు. 29 ఆగస్టు శుక్రవారం రోజున చింతచెట్టు మొదలుకొని నెక్నంపూర్ రహదారి గుండా మణికొండ అల్కాపూర్ టౌన్ షిప్ పరిసర ప్రాంతాలలో భారత రాష్ట్ర సమితి మణికొండ స్థానిక నాయకులు ప్రజాభి ప్రాయ సేకరణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్కడ బడితే అక్కడ కుప్పి తొట్టి మాదిరి కేబుల్ వైర్ లు పడి ఉండడం, గుంతల మయమైన రహదారిలో ఎ సమయంలో ఏమి జరుగునొ అని ద్విచక్ర వాహన దారులు బయ బ్రాంతులతో వాహనాలు నడిపిస్తున్నారని కావున మునిసిపల్ అధికారుల పర్యవేక్షణ నిమిత్తం వెంటనే నిద్రవస్త నుండి మేలుకొని ప్రజా సంక్షేమ కోరి రహదారులు బాగు పరచాలని, కుప్పితొట్టి మాదిరిగా మారిన స్థలాలను శుద్ధి పరచాలని డిమాండ్ చేయడం జరిగినది. ఇట్టి దరిమిలా నెక్నంపూర్ సరస్సు వినాయక నిమజ్జనం కోసం మునిసిపల్ సిబ్బంది చేపట్టిన పనులను పరిశీలన కావించడం జరిగినది. అత్యంత బాధాకర విషయం ఏమిటంటే గత పాలకుల వైఫల్యం కారణంగా ఎంతో భక్తి శ్రద్ధలతో నవరాత్రులు గణనాథుని పూజించు కొని ఆ గణనాధుని నెక్నంపూర్ చిన్న చెరువుకు సంబంధించిన మురికి నీటి సరస్సులో నిమజ్జనం చేయడం దురదృష్ట కరమని, అందుకు పూర్తి బాధ్యతగా రెండు జాతీయ పార్టీలు జత కూడి ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి అత్యంత పవిత్రమైన గణనాధునికి ఒక మంచినీటి కొలను నిర్మించక పోవడం దురదృష్టకరం. ఇందుకు గత పాలక మండలి సభ్యులు మరియు మునిసిపల్ అధికారుల నిర్లక్ష ధోరణి కారణం కాగా, మంచి నీటి సరస్సు కాస్తా వీరి అశ్రద్ధ వలన మురికి నీటి సరస్సుగా మారిందని తమ బాధను వెళ్ళకక్కుతూ, ఇట్టి కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, మాల్యాద్రి నాయుడు, రాజేంద్ర ప్రసాద్, భాను చందర్, ఆరిఫ్ మహమ్మద్, సుమనళిని, బాబు రావు, దస్తగిరీ తది తరులు పాల్గొన్నారు.

## ఇన్సిడెంట్ ఫ్రీ ఈవెంట్ గా వినాయ నిమజ్జనాన్ని జరుపుకోవాలి
## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 29:** వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం శామీర్ పేట్ చెరువులో నిర్వహిస్తున్న ఏర్పాట్లను అడిషనల్ డిసిపి పురుషోత్తం తో కలిసి కలెక్టర్ తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి వారు నిర్మిస్తున్నరోడ్డును పరిశీలించి, వినాయక వాహనాల రాకపోకలకు సరిపడే విధంగా రోడ్డు నిర్మించాలని సూచించారు. చెరువులో నీటి శాతం పెరిగినందున నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్ పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. చెరువు దగ్గరరెండు పాయింట్లలో క్రేన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, లైటింగ్, శానిటేషన్, వైద్య సదుపాయం, త్రాగునీరు, టాయిలెట్లు అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో కంటె ఎక్కువ వినాయక విగ్రహాలు నిమజ్జనం అవుతాయని అందుకనుగుణంగ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పోలీసు, ట్రాఫిక్ బందోబస్తు, మత్య , ఫైర్ శాఖల వారు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. భక్తులు వినాయక నిమజ్జనాన్ని నిరాటంకంగా ఆనందోత్సహాలతో జరుపుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారని కలెక్టర్ అన్నారు. చెరువు పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటి అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, అర్ అండ్ బి అధికారి శ్రీనివాస్ మూర్తి, శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ మధుసూదన్, విద్యుత్తు శాఖా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపనీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కొక్కిరాల సత్యపాల్ రావు



**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 29 :** ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎన్నికల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సోదరుడైనటువంటి కొక్కిరాల సత్య పాల్ రావు,చెన్నూరు ఎమ్మెల్యే లేబర్ మరియు మైనింగ్ మంత్రి వర్యులు గడ్డం వివేక్ మరియు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మరియు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు బలపరిచినటువంటి అభ్యర్థి పుస్కూరి విక్రమ్ రావు మీద 33 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం జరిగింది.ఒక మంత్రి,ఇద్దరి ఎమ్మెల్యేల బలంతో సునాయాసంగా గెలుస్తామని ఆశతో ఉన్నా అభ్యర్థి మరియు క్యాడర్ నిరాశతో వెనుదిరిగారు మంత్రి యొక్క వర్గం మరియు మంచిర్యాల ఎమ్మెల్యే సోదరునికి మధ్యన జరిగిన పోటీలో మంత్రి వివేక్ మీద మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పైచేయి సాధించారని స్థానిక ప్రజలు,నాయకులు గుసగుసలు పెట్టుకుంటున్నారు.

# ఘనంగా యువ సామ్రాట్ అక్కినేని జన్మదిన వేడుకలు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 29** యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున 66వ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్లో డాన్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.యువ సామ్రాట్ అక్కినేని నాగార్జునకు వీరాభిమాని అయిన డాన్ రమేష్ మాట్లాడుతూ సినిమా ఇండస్ట్రీలో నూతన డైరెక్టర్లను ప్రోత్సహించడంలో అక్కినేని నాగార్జున ముందు ఉంటాడని అలాగే రానున్న రోజుల్లో మంచి సినిమాల్లో నటిస్తూ గొప్ప పేరు ప్రతిష్టలు పొందాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల్లో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్జున ఫ్యాన్స్ డాన్ రమేష్, అంజి, అన్నపూర్ణ థియేటర్ మేనేజర్ తాటిపల్లి సునీల్ కుమార్,ఎల్కపల్లి రాజేష్, రామంచ శ్రీకాంత్, పొన్నగంటి సురేష్, కుమార్, ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 29** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ పి.జి. కళాశాలలో శుక్రవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డా.బి రమేష్ అధ్యక్షతన తెలుగు అధ్యాపకురాలు డా.ఎం శ్యామల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొద్దిమంది వరకే పరిమితమైన చదువును అందరికీ అందుబాటులోనికి తెచ్చిన వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు,భాషలెన్ని నేర్చుకున్నా భావోద్వేగాలను వ్యక్తం చేయడానికి మధురమైన తెలుగు భాషకు సాటేది లేదని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ ఓ కుమార్ మాట్లాడుతూ తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోనికి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న మాధుర్యాన్ని తెలియజేసిన మహనీయులు గిడుగు అని అన్నారు. తెలుగు అధ్యాపకురాలు డా. ఎం. శ్యామల మాట్లాడుతూ తెలుగు భాషా ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్య తెలుగు మాధ్యమం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం జారీచేసే జీవో లు, ఉత్తర్వులు, వెబ్ సైట్లు, సమాచారం అన్ని తెలుగులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.కె. రాజేంద్రం, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా.కె గణేష్, ఉమాకిరణ్, డా. కె. మాధవి, రాజ కుమార్, ఎంబడి రవి, శ్రీనివాస్ రెడ్డి, రవిందర్, మమత, రవిప్రకాష్, శ్రీనివాస్, సుశ్మ, శ్రీనివాస్, రమేష్, సాయికుమార్, శివకృష్ణ మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లికి గంగపుత్రుల తెప్పోత్సవం




**వేములవాడ ఆగస్టు- 30 (ప్రజా బలం దినపత్రిక )** గత రెండు రోజులుగా వేములవాడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ సందర్భంగా పట్టణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గంగపుత్రులు పట్టణంలో డప్పు చప్పుల మధ్య ర్యాలీ నిర్వహించి, గంగాభవాని నామస్మరణతో మూల వాగులో తెప్పోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్రులు మాట్లాడుతూ గంగమ్మ తల్లి దయవల్ల పాడి పంట సమృద్ధిగా పండి, చేపలు వృద్ధి చెంది గంగపుత్రులు ఆర్థికంగా ఎదిగే విధంగా గంగమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర పర్షయ్య, ఉపాధ్యక్షులు కూర ఎల్లయ్య,గౌరవ అధ్యక్షులు పంపరి దేవయ్య, కూర దేవయ్య, కూర జంపయ్య, సంఘ సభ్యులు పంపరి అశోక్ ,కూర దేవేందర్, దివిటి గణేష్, పంపరి గోపాల్, మహిళా సంఘ సభ్యులు, కుల సభ్యులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 29** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. హౌస్ కన్స్ట్రక్షన్‌కు సంబంధించి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు.బాధితుడు ఏసీబీని సంప్రదించగా ఉచ్చుపన్నిన అధికారులు నాగరాజును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీబీ కరీంనగర్ డీఎస్పీ విజయ్‌కుమార్ వెల్లడించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 29 : ప్రజాసంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కన్నేపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్యరంగ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక,ఉప ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని,ప్రత్యేక ఫీవర్ వార్డులు ఏర్పాటు చేసి జ్వర బాధితులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి. చంద్రయ్య







ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 29 : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సందర్శించి వంటశాల, సామాగ్రి నిలువ చేశారు ప్రదేశం, భోజనశాల,విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించి విద్యార్థులతో కలిసి ఉపహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ "మీ భవిష్యత్తు నిర్మాణం మీ చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి" అని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భీమిని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కలెక్టర్ మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు పైబడిన నిరక్షరాస్యులైన వారందరికీ చదువు నేర్పించేందుకు వాలంటరీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 10వ తరగతి పూర్తి చేయని వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా చదివి ఇంటర్మీడియట్ పూర్తి చేసేలాగా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్,మండల విద్యాధికారి కృష్ణమూర్తి,ఫుల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,ఎ.పి.ఎం. బ్రహ్మయ్య,రిసోర్స్ పర్సన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంజనీ పుత్రఆధ్వర్యంలోఘనంగాకుంకుమ పూజలు

## తరలి వచ్చిన మహిళలు..





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 : మంచిర్యాల జిల్లాకేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమ పూజలు నిర్వహించేందుకు భక్తులు,మహిళలు తరలి వచ్చారు. వంద ఫీట్ల రోడ్డు వద్ద అంజనీ పుత్ర సంస్థ కార్యాలయ ఆవరణ లో కొలువైన లంబోదరుని వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి,ఒకరికొకరు వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. గణనాథుని వద్ద మహిళలు కోలాటాలు ఆడి భక్తులను అలరించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు వినాయక చవితి పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు ప్రేమను రాగాలతో కలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నారు. అనంతరం మహిళా మణులతో 3000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్,కాసర్ల సదానందం,సంస్థ సిబ్బంది,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం తో పాటు దేహదారుఢ్యం పెంపొందుతుంది

## ప్రిన్సిపల్ సిహెచ్ మంగ






ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 29 : క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యం పెంపొందుతుందని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ మంగ అన్నారు. శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గత రెండు రోజులుగా నిర్వహించిన ఇంట్రా మ్యూరల్ అథ్లెటిక్ పోటీలు గురువారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంగ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ హాకీ ఆటలో తన ప్రతిభను చాటి ఒలింపిక్స్ లో మన దేశానికి బంగారు పథకాలను సాధించి పెట్టాడని కొనియాడరు. క్రీడాకారులు అంతా గ్రామీణ స్థాయి నుండి వచ్చిన వారే అన్నారు. విద్యతో పాటు మీరు కూడా క్రీడల్లో రాణించి దేశానికి ప్రాతినిత్యం వహించేలా కష్టపడాలని సూచించారు. అనంతరం అత్తిలిటీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏటీపీ తిరుమల్,డి డబ్ల్యూ వాణి, పీడీ నాంపల్లి,పిఈటీ రాజేష్, ఉపాధ్యాయసిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం

# పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ





ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 29 : మంచిర్యాల గోదావరి రోడ్లోలో ఖాళీచేసిన మాతా శిశు ఆసుపత్రినీ సందర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,కలెక్టర్ కూమార్ దీపక్ సందర్శించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ... పక్కనే గోదావరి వరద పోటెత్తడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఆసుపత్రిని ఖాళీ చేసిన అధికారులు గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం,అనాలోచిత నిర్ణయాల వల్ల మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రి కి ఈ దుస్థితి ఏర్పడడం బాధాకరం,20 కోట్లతో నిర్మించిన ఈ ఆసుపత్రి ఇప్పుడు పనికిరాకుండా పోతుంది. 2022 నుంచి ప్రతి ఏటా వర్షాకాలం వచ్చినప్పుడు వరదలో మునగడం తో మంచిర్యాల ఆస్పత్రికి వస్తున్న గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత పెద్ద ఆసుపత్రి నిర్మించేటప్పుడు కనీసం సరైన స్థలం చూపెట్టకపోవడం గత ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణం,ఇప్పటికే గత ప్రభుత్వంలో కట్టిన కాళేశ్వరం పనికిరాకుండా పోయింది. ఇప్పుడు 20 కోట్లతో నిర్మించిన మంచిర్యాల ఆసుపత్రి కూడా ఖాళీ చేసి వెళ్లిపోయిన పరిస్థితి తలెత్తింది. ఇలా అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజల సొమ్మును నిర్వీర్యం చేస్తున్నారు. లక్షల కోట్ల నిధులను కమిషన్ల పేరుతో గత ప్రభుత్వం లో నాయకులు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టారు. నాణ్యత లోపాలు పక్కనపెట్టి ఎక్కడ నిర్మించాలన్న సోయ కూడా లేకుండా పోయింది. ఇలా ఈ దుస్థితికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎత్తినప్పుడల్లా కింద ఉన్న మేడిగడ్డ అన్నారం సుందిళ్ల ప్రాజెక్టుల కారణంగా ఇలా మునిగిపోవడం జరుగుతుంది. ఈ కాళేశ్వరం నిర్మించినప్పటి నుంచి మంచిర్యాల చాలా ప్రాంతాల్లో కూడా కాలనీలు మునిగిపోతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఒక చుక్క నీరు పంట పొలాలకు అందించలేదు కానీ రైతులకు ప్రజలకు నష్టమైతే మిగిలిస్తుంది.

# బీఆర్ఎస్ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం.



వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలో తెలంగాణ చౌకు వద్ద బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మంటపం వద్ద రెండవ రోజు అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

గణేష్ నవరాత్రుల సందర్భంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో రెండవ రోజు కూడా పార్టీ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ నిమ్మ శెట్టి విజయ్ మాట్లాడుతూ ప్రజలందరికీ విఘ్నాలు తొలగి అందరు సంతోషంగా ఉండాలని ఆ ఏకదంతుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ చౌక్ లో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, నిమజ్జనం చివరి రోజున కూడా కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహిస్తున్న సీనియర్ నాయకులు నరాల దేవేందర్, యాదగిరి ప్రసాద్ రావు, వెంగళ శ్రీకాంత్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నీరటి మల్లేశం, మంతెన సందీప్, దుర్శెట్టి ప్రేమ్ చారి, మహేందర్ యాదవ్, తిరుపతి, ప్రమోద్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాషాయపల్లి, హనుమక్కపల్లి లలో పత్తి మరియు పొలాల సందర్శన.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం )**, శుక్రవారం రోజున వేములవాడ మున్సిపల్ విలీన గ్రామాలైన కాషాయపల్లి, హనుమక్క పల్లి గ్రామాలలో పత్తి మరియు వరి పొలాలను వ్యవసాయ అధికారులు సందర్శించడం జరిగింది. పత్తి చేనులో రైతులకు మురుగునీరు తీసివేయమని చెప్పడం జరిగింది. పత్తిలో వేరు కుళ్ళు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 600 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలి. మరియు మల్టీ కె 13-0-45 ఎకరానికి ఒక కేజీ పిచికారి చేయాలి.

వరిలో అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోలు 120 గ్రాములు ఎకరానికి అలాగే బ్యాక్టీరియా తెగులుకు స్ట్రెప్టోమైసిన్ 20 20 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలి. రైతులు పొలాలలో విద్యుత్ తీగల కు దూరంగా ఉండవలెను. వర్షం కురుస్తున్న రోజు పురుగు మందులు పిచికారి చేయవద్దు. ఈ కార్యక్రమంలో వేములవాడ మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, మరియు ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనానికి జీహెచ్ఎంసీ పకడ్బందీ ఏర్పాట్లు

## ఉత్సవంలో స్వచ్ఛత కు పెద్ద పీట

## మూడు షిఫ్ట్ లలో 14,486 మంది విధుల్లో

## ప్రధాన నీటి వనరులపై ఒత్తిడి తగ్గించేందుకు 74 కృత్రిమ పాండ్ ల ఏర్పాటు









**హైదరాబాద్, ఆగస్టు 29 ప్రజాబలం ప్రతినిధి:** 2025:గణేశ్ నిమజ్జనాన్ని సజావుగా, సురక్షితంగా నిర్వహించేందుకు వీలుగా జీహెచ్ఎంసీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

పోలీస్ శాఖ, హైడ్రా, ట్రాఫిక్, రెవెన్యూ, ఇరిగేషన్ , వాటర్ బోర్డు, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ అండ్ బి , పర్యాటక శాఖ, విద్యుత్, ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేస్తూ, నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా జరిగేలా పకడ్బందీ కార్యాచరణను సిద్ధం చేసింది.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు

కు ఆస్కారం లేకుండా గణేష్ నిమజ్జనం ఆధ్యాత్మిక వాతావరణంలో సాఫీగా జరిగేలా కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పర్యవేక్షణ చేస్తున్నారు.

ప్రధాన చెరువులతో పాటు 74 కృత్రిమ కుంటలలో నిమజ్జనం

ఈసారి నిమజ్జనం హుస్సేన్ సాగర్, సరూర్ నగర్ చెరువు, ఐడిఎల్ చెరువు, సఫిల్‌గూడ చెరువు, సున్నం చెరువు సహా 20 ప్రధాన చెరువుల్లో జరుగుతుంది. అదనంగా 74 కృత్రిమ నిమజ్జన కేంద్రాలు (బేబీ పాండ్లు, మట్టికుంటలు, తవ్వక కుంటలు, పోర్టబుల్ ట్యాంకులు, మొబైల్ కుంటలు) జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసింది.

తద్వారా ప్రధాన చెరువుల పై ఒత్తిడి తగ్గనుంది.

డీఆర్ఎఫ్ బృందాలు,ఈతగాళ్ల తో పహారా

నిమజ్జనం వేగంగా, సురక్షితంగా, సాఫీగా జరిగేలా 134 స్టాటిక్ క్రేన్లు, 269 మొబైల్ క్రేన్లు సిద్ధం చేశారు.

పర్యాటక శాఖ,హైడ్రా సమన్వయంతో హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యేకంగా 9 పడవలు, 16 డీఆర్ఎఫ్ బృందాలు, 200 ఈతగాళ్లను జీహెచ్ఎంసీ అందుబాటులో ఉంచుతుంది.

839.42 కి.మీ. ఊరేగింపు మార్గాల్లో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు, వేలాడే వైర్ల తొలగింపు పనులు పూర్తయ్యాయి.

14,486 సిబ్బందితో స్వచ్ఛతా కార్యక్రమాలు

14,486 శానిటేషన్ సిబ్బంది, 160 గణేశ్ యాక్షన్ టీమ్‌లు మూడు షిఫ్ట్ లలో నిరంతరాయంగా విధులు నిర్వర్తిస్తారు.

గణేష్ మండపాల వద్ద వ్యర్థాల సేకరణకు 5 లక్షల ట్రాష్ బ్యాగులు పంపిణీ చేశారు. అదనంగా 2,000 స్వీపర్లు, 102 మినీ టిప్పర్లు, 125 జేసీబీలు, 30 స్వీపింగ్ మెషిన్లు నిమజ్జన దినాన చెత్త తొలగింపులో పాల్గొంటాయి.

ప్రజా సౌకర్యాలకు ప్రాధాన్యత

ప్రజల కోసం 309 మొబైల్ టాయిలెట్స్, 56,187 లైటింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. ఆరోగ్య భద్రత కోసం 7 మెడికల్ క్యాంపులు, అంబులెన్స్ లతో మూడు షిఫ్ట్ లలో పని చేస్తున్నారు.

ఎకో ఫ్రెండ్లీ వినాయక చవితి

ప్రజలకు ఉచితంగా 2 లక్షల మట్టి గణేశ్ విగ్రహాలను జీహెచ్ఎంసీ పంపిణీ చేసింది. అందులో 1 లక్ష విగ్రహాలు జీహెచ్ఎంసీ, మరో 1 లక్ష విగ్రహాలు టీజీపీసీబీ ద్వారా అందించబడ్డాయి. దోమల నివారణకు ఆంటి లార్వా, ఫాగింగ్ చేపట్టారు. భక్తులు ప్రమాదాల బారిన పడకుండా చూసేందుకు వీధి కుక్కలను పట్టుకొనే వాహనాలను మండపాలు, నిమజ్జన పాయింట్ లలో సిద్ధంగా అందుబాటులో ఉంచుతున్నారు.

10,269 పైగా గుంతల పూడ్చివేత

రోడ్డు సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ఊరేగింపు జరిగే మార్గాల తో పాటు నగరంలో 10,269 గుంతలను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం పూడ్చివేసింది. రోడ్డు మరమ్మతులు కూడా పూర్తి చేసింది.

గత సంవత్సరం మాదిరే ఈ సంవత్సరం కూడా గణేశ్ నిమజ్జనం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు.

## వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండల పర్యటన.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** బుధవారం రోజు నుండి నిరవధికంగా కురుస్తున్నటువంటి భారీ వర్షాల నేపథ్యంలో వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామం వద్ద కల్వర్టు పై నుండి ప్రవహిస్తున్న నీటిని మరియు మూల వాగు పై నిర్మించిన పలు చెక్ డ్యామ్ లను రూరల్ బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాలలో మరియు కరెంటు పోల్స్ వద్ద అప్రమత్తంగా ప్రజలు ఉండాలని, వినాయక మంటపాల వద్ద విద్యుత్ తీగల నుండి ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, రూరల్ మండలం బిజెపి ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, పల్లికొండ నారాయణ, గుంటి వంశీకృష్ణ, కార్యదర్శి



గుమ్మడి శ్రీనివాస్, మంద రాజేందర్, బూత్ అధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి, ఆది జలంధర్, సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్, దానే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మానేరులో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక సెర్చింగ్ ఆపరేషన్ టీం.

### 5 శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ.



PROCEEDINGS OF THE TAHSILDAR GAMBHIRAOPET MANDAL
PRESENT: D.MARUTHI REDDY

Proc.No.C/782/2025. DATE: 29.08.2025

Sub: Heavy Rains - Rajanna Sircilla District - Sircilla Division - Gambhiraopet Mandal- Formation of Teams to find out missing person during heavy floods - Orders Issued.

Ref: Instructions of the District Collector, Rajanna Sircilla, Dt.29.08.2025.

ORDER:

Through the reference cited, the District Collector, Rajanna Siricilla has directed to form special teams to find out missing person i.e. Sri. Pampukadi Nagaiah S/o. Pochaiah R/o. Narmala village of Gambhiraopet Mandal. Accordingly, the following teams are hereby drafted for search missing person at Maneru vagu flowing area (i.e.Check dams, Culverts, Bridges).

| Team No | Searching Area | Name of the Employee & Designation | Mobile No. |
|---|---|---|---|
| 1 | Narmala (V) to Gambhiraopet (V) | A.Rajaiah, Jr.Asst.,Tahsil Office,Gambhiraopet | 8106962329 |
| | | P.Srinivas, PS,Mallareddypet | 9441534212 |
| | | Paka Venu, PC | 8186814816 |
| | | M.Bharath,Helper,Irrigation | 6309400465 |
| | | P.Swamy, Fisher Man | 9652317092 |
| 2 | Gambhiraopet (V) to Mallareddypet (V) | S.Harish, Jr.Asst.,Tahsil Office,Gambhiraopet | 9912620502 |
| | | D.Dayakar, PS Lingannapet | 9949362569 |
| | | Laxman PC | 8897872115 |
| | | Gyara Babu, Lasqar, Irrigation | 6300971716 |
| | | Pitla Srihari, Fisher Man | 9963065830 |
| 3 | Mallareddypet (V) to Venkatapur (V) of Yellareddypet (M) | G.Ramulu,Rec.Asst.,TahsilOffice,Gambhiraopet | 9703332192 |
| | | T.Pavan Kumar,PS,Laxmipur | 8008392750 |
| | | Ranjith PC | 7032614327 |
| | | J.Ravi, OS, Irrigation | 9676045468 |
| | | D.Devaiah, Fisher Man | 9000606216 |
| 4 | Venkatapur (V) of Yellareddypet (M) to Sircilla (V) & (M) | G.Prasad,Rec.Asst.,Tahsil Office,Gambhiraopet | 8500449504 |
| | | K.Kumar, PS,Mallupally | 9182766494 |
| | | Raju, PC | 9121477292 |
| | | Kotha Ramulu, Lasqar, Irrigation | 9553553586 |
| | | K.Naresh, Fisher Man | 9550408131 |
| 5 | Sircilla (V) & (M) upto MMR | D.Devaraju Jr.Asst.,Tahsil Office,Gambhiraopet | 9908135203 |
| | | Chandrashekar, PS,Dammannapet | 9963738657 |
| | | Thirupathi,PC | 9603779044 |
| | | R.Dayakar, Lasqar, Irrigation | 8019077435 |
| | | P.Narsimlu, Fisher Man | 9515762602 |

The above team members are hereby directed to conduct searching operation immediately and to find out missing person and inform to the under signed and District Administration immediately. Any slackness in this matter will be viewed seriously.

TAHSILDAR
GAMBHIRAOPET MANDAL

To
The Individuals, concerned.
Copy to the Sub-Inspector of Police/MPDO/E.E.Irrigation Gambhiraopet Mandal with request to relieve above individuals and direct them to report immediately.
Copy to the Tahsildar/Sub-Inspector of Police of Yellareddypet/Sircilla Mandals with request to co-operate with the above teams for find out the missing person.
Copy to the District Public Relation Officer, Rajanna Sircilla for favour of information.
Copy to the District Fisheries Officer, Rajanna Sircilla with request to inform above individuals and direct them to report immediately.
Copy Submitted to the Revenue Divisional Officer, Sircilla for favour of kind information.
Copy Submitted to the Superintendent of Police, Rajanna Sircilla for favour of kind information.
Copy Submitted to the District Collector, Rajanna Sircilla for favour of kind information.

**గంభీరావుపేట,( ప్రజాబలం ),** ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనిపెట్టేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సెర్చింగ్ ఆపరేషన్ టీం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎగువ మానేరు వద్ద వాగును దాటుతున్న క్రమంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపు కాడి నాగయ్య బుధవారం గల్లంతు అయ్యాడు.

ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు రెవిన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, నీటి పారుదల, మత్స్య శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

ఎగువ మానేరు ప్రవహించే మండలాల్లోని చెక్ డ్యాములు, బ్రిడ్జిలు, కల్వర్టులు ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేయాలని సూచించారు.

నర్మాల నుంచి గంభీరావుపేట వరకు, గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు, మల్లారెడ్డిపేట నుంచి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ వరకు, వెంకటాపూర్ నుంచి సిరిసిల్ల వరకు, సిరిసిల్ల నుంచి మధ్య మానేరు రిజర్వాయర్ వరకు వెతకాలని ఒక్కో ప్రాంతానికి ఐదుగురితో కలిపి ప్రత్యేక టీం ను ఏర్పాటు చేశారు. ఈ టీం సభ్యులు వెంటనే తమ విధి నిర్వహణను మొదలు పెట్టాలని ఆదేశించారు.

## రాజన్నను దర్శించుకున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్. రామ్మోహన్ రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున పరిగి శాసనసభ్యుడు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి సుప్రసిద్ధ దేవాలయం వేములవాడలో కొలువై ఉన్న శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన కోడెముక్కులు చెల్లించుకున్నారు.

తదనంతరం ఆలయ కళ్యాణమండపంలో వేద పండితులు మరియు ఆలయ అర్చకులు పరిగి శాసనసభ్యున్ని శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసి, ఆశీస్సులు అందించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్, ప్రోటోకాల్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేములవాడలో విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎరువుల దుకాణంలో యందు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎరువుల దుకాణాల యందు యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువు బస్తాల రికార్డులు, గోధుమలలోని సంచులు సరిగ్గా ఉన్నాయో లేదో అని చూడడం జరిగింది. ఈ తనిఖీల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ అందరూ డీలర్స్ ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారం ఎరువులు అమ్మకాలు జరపాలని,



అలాగే స్టాక్ రిజిస్టర్లు సరిగ్గా రాయాలని, తప్పనిసరిగా రసీదులను రైతుకు ఇవ్వాలని తెలపడం జరిగింది. అక్రమ ఎరువుల నిల్వలు ఉంచరాదని, ఎరువులను, క్రిమిసంహారక మందుల కృత్రిమ కొరత సృష్టించవద్దని తెలపడం జరిగింది. ఈ తనిఖీలలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కరీంనగర్, వేములవాడ మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఎస్. వెంకట్ రెడ్డి ఏజీ, సంపత్ పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com